http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 20 నవంబర్ 2024

నిజాల నిప్పు కణిక

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






## రక్షణ కల్పించండి!

- రాష్ట్రపతి వెంటనే జోక్యం చేసుకోవాలి
- అప్పుడే మణిపూర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే
- హింసాత్మక ఘటనల్లో 300 మంది ప్రాణాలు కోల్పోయారన్న ఖర్గే
- ప్రజలు తిరిగి గౌరవంగా, ప్రశాంతంగా ఇళ్లకు వెళ్లేలా చూడాలని రాష్ట్రపతికి విజ్ఞప్తి

### అభివృద్ధి పనులను అడ్డుకుంటే

# ఊరుకునేది లేదు

### రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలి

### ఒక్కసారి ఓడిస్తే ప్రజలకు మొహం చూపరా?

### కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు

- హన్మకొండ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం
- కేసీఆర్ ఫాంహౌస్‌లోనే ఉండాలని సీఎం ఎద్దేవా
- పది నెలల కాలంలో కేసీఆర్ ఇంట్లో నలుగురు ఉద్యోగాలు కోల్పోయారని వ్యాఖ్య
- తెలంగాణను అవమానించిన మోదీకి ఊడిగం చేస్తున్నారు
- కిషన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్ ప్రజలు గెలిపిస్తే ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీత
- మూసీని బీజేపీ నేతలు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్న



వరంగల్

ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను అభివృద్ధి చేసినట్లేనని అన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారను న్నాయని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయా లు ఉన్నాయని.. కానీ తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక విమానాశ్రయం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం చేయని పనులు మేం చేస్తుంటే కొందరు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండలోని ఆర్ట్స్ - మిగతా3లో



## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

- ఈ జిల్లాల ప్రజలు జాగ్రత్త
- పలు జిల్లాలకు అలర్ట్ – రాబోయో రోజుల్లో మరింత పెరగనున్న చలి
- తెల్లవారుజామున రోడ్లపై ఏమీ కనిపించలేనంతగా మంచు కమ్మేస్తోంది
- ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికం

వరంగల్

రాష్ట్రంలో చలి పులి పంజా విసురుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలో చలి ప్రభావం పెరిగింది. తెల్లవారుజామున రోడ్లపై ఏమీ కనిపించలేనంతగా మంచు కమ్మేస్తోంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. కనిష్ఠ ఉష్ణోగ్రతలు - మిగతా3లో

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు



- కానీ వారికి మినహాయింపు
- సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను కొట్టేసిన హైకోర్టు
- కానీ ఇప్పటివరకు ఉద్యోగులను తొలగించొద్దని హైకోర్టు రాష్ట్రప్రభుత్వానికి ఆదేశం
- ప్రతిభ ఉన్నవాళ్లకు ఉద్యోగం దక్కలేదు
- క్రమబద్ధీకరణను కొట్టివేసి.. నోటిఫికేషన్ల ద్వారా నియామకాలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశం

హైదరాబాద్

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ ను హైకోర్టు కొట్టేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టానికి సవరణ తెస్తూ గత ప్రభుత్వం సెక్షన్ 10ఏ తీసుకొచ్చింది. దీని ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులను, క్రమబద్ధీకరించడం చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఈ సెక్షన్ ద్వారా ఇప్పటికే క్రమబద్ధీకరించిన ఉద్యోగులను మాత్రం తొలగించొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేపట్టాలని.. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం ద్వారా కాదని హైకోర్టు పేర్కొంది. గత ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు - మిగతా3లో



## దేశంలోనే తొలి మిథనాల్ తయారీ ప్లాంట్

- థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏర్పాటు
- కోల్ ఇండియా ప్రైవేటు సంస్థలతో కలిసి చేసిన ప్రయోగం సఫలమైతే భారీ మిథనాల్ యూనిట్ స్థాపించాలని ప్రణాళికలు
- తెలంగాణలోని మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో గల సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రం పక్కనే ఈ ప్లాంటును నిర్మిస్తోంది.

### ప్రజా విజయోత్సవాలతో

# కాంగ్రెస్‌కు మైలేజ్?

- అధికారంలో ఉన్నా చాలా విషయాల్లో పైచేయి సాధించలేకపోతున్నామని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి
- మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలతో పోలిస్తే జనానికి చేరువవ్వడంలో వెనుకబడిపోయామని ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది
- పవర్‌లోకి వచ్చిన పది నెలల్లోనే ఎంతో చేశాం
- అయినా అనుకున్నంత మైలేజ్ రావడం లేదు
- దీనంతటికి కారణం ఏంటన్నదానిపై చర్చోపచర్చోలు జరుపుతుందట



హైదరాబాద్

గట్టిగా పోరాడాం. ఎదురేలేదన్న బీఆర్ఎస్‌ను ఓడించాం. కానీ అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ విమర్శలను గట్టిగా తిప్పికొట్టలేకపోతున్నాం. పవర్‌లోకి వచ్చిన పది నెలల్లోనే ఎంతో చేశాం. అయినా అనుకున్నంత మైలేజ్ రావడం లేదు. దీనంతటికి కారణం ఏంటన్నదానిపై చర్చోపచర్చోలు జరుపుతుందట కాంగ్రెస్ ప్రభుత్వం. ఎంతో చేస్తున్నా.. అది చెప్పుకోవడంలో వెనుకబడిపో తున్నామని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. ఆరు గ్యారెంటీల నుంచి మొదలు ప్రభుత్వ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా వాటిని జనంలోకి తీసుకెళ్లడంలో ఎందుకో సక్సెస్ కావడం లేదని మథన పడుతున్నారట. అధికారంలో ఉన్నా చాలా విషయాల్లో పైచేయి సాధించలేకపోతున్నామని - మిగతా3లో



## పొగమంచుతో కానరాని దారి

- ఒక్కదాన్నొకటి ఢీకొన్న వాహనాలు
- దిల్లీ కాలుష్యం ఎఫెక్ట్ - వర్చువల్‌గానే జడ్జీల వాదనలు
- దిల్లీలో వాయు కాలుష్యం కారణంగా న్యాయవాదులకు కీలక సూచనలు చేసిన భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా
- ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 500 దాటిన వాయు నాణ్యత సూచీ
- వర్క్ ఫ్రమ్ హెూం ఇచ్చిన పలు ప్రైవేటు కంపెనీలు, కార్పోరేట్ సంస్థలు
- తదుపరి ఆదేశాల వరకు వర్క్ ఫ్రమ్ హెూం కొనసాగుతుందని స్పష్టీకరణ



## ఈ ఎన్నికల్లో సంతాల్ గిరిజనులే కీలకం

- ఝార్ఖండ్ ఎన్నికల్లో కుటుంబ సభ్యుల మధ్యే పోటీ
- ఫలితాలను తేల్చేది సంతాల్ గిరిజనులే!
- ఝార్ఖండ్ రెండో విడతలో 38 స్థానాలకు ఎన్నికలు



## అధికారులు తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు

- ఆక్రమణలు చేసిన వారు ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరిక
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. శంభునికుంట, వెంకరమణ కాలనీ, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాలను పరిశీలించిన రంగనాథ్ అక్కడి స్థానికులతో మాట్లాడారు. స్థానికంగా భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికులు కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు తమకు అందాయని - మిగతా3లో

# రక్షణ కల్పించండి!

మణిపుర్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని వెంటనే జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో, గౌరవంగా తమ ఇళ్లలో జీవించేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్రపతి ముర్మును కోరారు. గత 18 నెలలుగా మణిపుర్ ప్రజలకు భద్రత కల్పించడంలోనూ, శాంతిభద్రతల పరిరక్షణలోనూ కేంద్రం, మణిపుర్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఖర్గే ఆరోపించారు. హింసాత్మక ఘటనల్లో మహిళలు, పిల్లలు, నవజాత శిశువులు సహా 300 మంది ప్రాణాలు కోల్పోయారని ఖర్గే పేర్కొన్నారు. పైగా లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని, బలవంతంగా తమ ఇళ్లను వదిలి శిబిరాల్లో తలదాచుకుంటున్నారని రాష్ట్రపతికి రాసిన లేఖలో ఖర్గే వివరించారు.




### రక్షణ కల్పించండి!

మణిపుర్ ప్రజల వేదన కొనసాగుతూనే ఉందని ఖర్గే ఆ లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలిగా వెంటనే జోక్యం చేసుకుని మణిపుర్ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని ఖర్గే రాష్ట్రపతిని కోరారు. రాష్ట్రపతి జోక్యంతో మణిపుర్ ప్రజలు మళ్లీ తమ ఇళ్లలో గౌరవంగా, ప్రశాంత వాతావరణంలో జీవించే పరిస్థితులు తిరిగి నెలకొంటాయని ఖర్గే ఆశాభావం వ్యక్తంచేశారు.

### మణిపుర్ సీఎం రాజీనామా చేయాల్సిందే: ఇరోమ్ షర్మిల

మణిపుర్?లో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ, వెంటనే సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. మోదీ సర్కార్? తీరును కూడా ఇరోమ్ షర్మిల తప్పుబట్టారు. మూడోసారి ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్నారని, కానీ, మణిపుర్ ఎందుకు రావడం లేదని ఆమె ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని, అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు. మోదీ జోక్యం చేసుకుంటేనే మణిపుర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.

# పొగమంచుతో కానరాని దారి

**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో వాతావరణ కాలుష్యం పలుచోట్ల రోడ్డు ప్రమాదాలకు దారి తీసింది. మంగళవారం దారి కానరాక కార్లు, ఇతర వాహనాలు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. అక్కడి ఎక్స్‌ప్రెస్ వేలపై జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు బైకర్లు అసువులు బాసారు. దీంతో, అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేశారు జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై పరుచుకున్న దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. రోడ్డుపై నిలిచిపోయిన ఓ ట్రక్ పొగమంచు కారణంగా కానరాక పలు వాహనాలు ఢీకొన్నాయి. వాహనాల్లోని బాధితులను సమీపంలోని సైఫాయ్ మెడికల్ కాలేజీకి తరలించారు. "మాకేమీ కనిపించక పోవడంతో మా వాహనం మరో వెహికిల్‌ను ఢీకొట్టింది. ఆ తరువాత వెనకగా వస్తున్న మరో మూడు నాలుగు కార్లు మమ్మల్ని ఢీకొట్టాయి" అని బాధితుడు ఒకరు తెలిపారు. ఈ ఘటన కారణంగా కాసేపు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈస్ట్రెన్ ఎక్స్‌ప్రెస్ వేపై కూడా పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదం సంభవించింది. రోడ్డు కానరాక ఓ ట్రక్ మరో ట్రక్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో పానిపట్ నుంచి వస్తున్న మరో వాహనం ఈ ట్రక్కులను ఢీకొట్టడంతో బస్సులోని దాదాపు డజను ప్యాసెంజర్లకు గాయాలయ్యాయి. ఇక బులంద్‌షహర్‌కు సమీపంలో జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ట్రక్కు డ్రైవర్‌కు దారి కనబడక ముందు బైక్‌పై వెళుతున్న ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో అతడు కన్నుమూశాడు. బదోన్ జిల్లాలీలో కూడా పొగమంచు కారణంగా ఓ గుర్తు తెలియని వాహనం ముందున్న బైకర్‌ను బలంగా ఢీకొట్టడంతో కన్నుమూశాడు. ఇప్పటికే వాయుకాలుష్యంతో ఉక్కిరిబక్కిరి అవుతున్న ఉత్తరాదిన పొగమంచు కారణంగా జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాలు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో (న్యూఢిల్లీ) దట్టమైన పొగ మంచు కారణంగా హెల్త్ ఎమర్జెన్సీని తలపించే పరిస్థితులు నెలకొన్నాయి. గొంతు నొప్పి, తలనొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు తదితర సమస్యలతో ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. దీంతో, విషపూరిత గాలి బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు అభ్యర్థిస్తున్నారు. ఈ కాలుష్యం ప్రజారోగ్య సమస్యగా మారడంతో పాటు రోడ్లపై వాహనదారుల భద్రతను కూడా ప్రశ్నార్థం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు, ఇతర పాలనాయంత్రాంగం తగు చర్యలు చేపడుతోంది.




### ఢిల్లీ కాలుష్యం ఎఫెక్ట్ – వర్చువల్‌గానే జడ్జీల వాదనలు

దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో సుప్రీంకోర్టు భారత సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక సూచనలు చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నందున వీలైతే జడ్జీలు వర్చువల్‌గా వాదనలు వినిపించాలని సూచించినట్లు వెల్లడించారు. మంగళవారం సుప్రీంకోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు కపిల్ సిబల్ కాలుష్యం అంశాన్ని సీజేఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో తక్షణ చర్యలు అవసరమని తెలిపారు. జీఆర్‌పీఏ–4 పరిమితులను పరిగణనలోకి తీసుకొని ఢిల్లీలోని కోర్టులు పూర్తిగా వర్చువల్ విధానాన్ని అనుసరించాలని సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, గోపాల్ శంకరనారాయణన్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. దీంతో ఏ కేసులైనా సరే లాయర్లు వర్చువల్ మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించొచ్చని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు.

### ఇంకా దేశ రాజధానిలాగా కొనసాగాలా?

మరోవైపు ఢిల్లీ కాలుష్యం అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. 'ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం బంగాల్ రాజధాని ఢాకాతో పోలిస్తే ఢిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా?' అని ఎక్స్? వేదికగా ప్రశ్నించారు.

### కృత్రిమ వర్షమే మార్గం

ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కోరారు. ఈమేరకు ఆయన కేంద్రానికి ఓ లేఖ రాసినట్లు మీడియాకు వెల్లడించారు. 'ఉత్తర భారతదేశాన్ని పొగమంచు కప్పేస్తుంది. దీనినుంచి విముక్తికి కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఇది మెడికల్ ఎమర్జెన్సీ. ప్రధాని మోదీ జోక్యం చేసుకోవడం నైతిక బాధ్యత. కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలి. కృత్రిమ వర్షంపై కేంద్రానికి గత మూడు నెలలుగా లేఖలు రాస్తున్నాను. కానీ, వారు పట్టించుకోవడం లేదు. కృత్రిమ వర్షంపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి అత్యవసర సమావేశం ఏర్పాటుచేయాలి. చర్యలు తీసుకోలేకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయాలి' అని రాయ్ పేర్కొన్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం సగ టు గాలి నాణ్యతా సూచీ (%ూు×%) 494కు పడిపోయిం ది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఇప్పటికే పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

### ఢిల్లీ వాయు కాలుష్యం...
### గురుగ్రాం కంపెనీల కీలక నిర్ణయం

దేశ రాజధాని న్యూఢిల్లీలో కాలుష్యం నేపథ్యంలో గురుగ్రాంలో పలు కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యతా సూచీ 500 మార్క్ దాటింది. ఈ క్రమంలో గురుగ్రాంలోని పలు ప్రైవేటు కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉద్యోగులు రేపటి నుంచి (బుధవారం) ఇంటి నుంచి పని చేసేలా ఆదేశాలు జారీ చేశాయి. తదుపరి ఆదేశాల వరకు వర్క్ ఫ్రమ్ హోం కొనసాగుతుందని పేర్కొన్నాయి. వాయు కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీలో ఆంక్షలు... పరిమితులు విధించారు. దీంతో ఢిల్లీలోని కోర్టుల్లో న్యాయవాదులు వర్చువల్‌గా పాల్గొని వాదనలు వినిపించవచ్చని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచించారు. స్కూళ్లలో పదో తరగతి వరకు ఆన్ లైన్ క్లాస్‌లు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు 50 శాతం ఉద్యోగులకు ఇంటి నుంచి పని చేసే విధంగా చర్యలు చేపడితే బాగుంటుందని ప్రభుత్వం సూచించింది.

# 'మహా' సంగ్రామానికి అంతా రెడీ!

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రాష్ట్రంలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ జరగనుంది. ఓటింగ్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఈవీఎంలు, వీవీప్యాట్లు తీసుకొని పోలింగ్ సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు తరలివెళ్లారు. ఇదే రోజు ఝూర?ండ్‌లో 38 స్థానాలకు గాను రెండో విడత పోలింగ్ జరగనుంది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. 288 స్థానాలకుగాను మొత్తం 4,136 మంది అదృష్టం పోటీ చేస్తున్నారు. వీరిలో 2,086 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు. మహారాష్ట్రలో 9,63,69,410 మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అందుకే 1,00,186 పోలింగ్ బూత్‌లను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 6 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో బీజేపీ, అజిత్? పవార్?–ఎన్?సీపీ, ఏకనాథ్? శిందే నేతృత్వంలోని శివసేన కలిసి మహాయుతిగా ఏర్పడ్డాయి. దీనికి పోటీగా కాంగ్రెస్?, శివ సేన (యూబీటీ), ఎన్?సీపీ (శరద్ పవార్?) కలిసి మహావికాస్? అఘాడీగా ఏర్పడ్డాయి. వీటి మధ్యే ప్రధానంగా పోటీ జరగనుంది. అధికార కూటమి మహాయుతిలో భాగమైన బీజేపీ 149 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన 81 మందిని బరిలోకి దింపింది. ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 59 మంది అభ్యర్థులను పోటీకి నెలబెట్టింది.

ఇక విపక్ష కూటమి మహావికాస్ అఘాడీ (%వీఏూ%)లో కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ ఉన్నాయి. కాంగ్రెస్ 101 మంది అభ్యర్థులను బరిలో నిలిపింది. శివసేన యూబీటీ 95 మందిని, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ 86 మందిని పోటీకి దించింది. సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం కుదరని కొన్ని స్థానాల్లో కూటమి పక్షాలు స్నేహపూర్వక పోటీ చేస్తున్నాయి. బీఎస్పీ 237 మంది అభ్యర్థులను నిలపగా, ఎంఐఎం కూడా తమకు పట్టుందని భావిస్తున్న 17 చోట్ల అభ్యర్థులను పోటీకి దింపింది.

ఝూర?ండ్?లో రెండో విడత పోలింగ్?!

ఝూర?ండ్‌లో రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్?డీఏ, ఇండియా కూటమి హోరాహోరీకి సిద్ధమయ్యాయి. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రయత్నిస్తుండగా, మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఝూర?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)–కాంగ్రెస్ కూటమి చూస్తోంది. దీనితో పోటీ హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది. ఝూర?ండ్?లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో దశలో మిగిలిన 38 స్థానాలకు పోలింగ్ జరగనుంది. నవంబర్? 23న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

### ఫలితాలను తేల్చేది వారే!

ఝూర?ండ్?లో గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా బుధవారం జరగనున్న పోలింగ్?లో ఏకంగా 18 అసెంబ్లీ స్థానాల ఫలితాలను సంతాల్ గిరిజనులే తేల్చనున్నారు.

## టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను

**ఢిల్లీ:** టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు. టీటీడీ బోర్డు నిర్ణయాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు.

### టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను.. కిషన్‌రెడ్డి

"టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాను. సంస్కరణలు ఆహ్వానించదగ్గ పరిణామం. అన్యమత ఉద్యోగులను టీటీడీలో పనిచేయనీయకుండా ఇతర విభాగాలకు బదిలీ చేయడం మంచి నిర్ణయం. ఇతర ఆలయాల్లో కూడా ఇదే మాదిరిగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### టీటీడీ బోర్డు నిర్ణయాలివే..

తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని బి.ఆర్. నాయుడు నిర్ణయించారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడటంపై నిషేదం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేలా టీటీడీ సంచలన నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామివారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. అన్నదానంలో నూతనంగా మరో ఐటమ్‌ని భక్తులకు వడ్డించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఉద్యోగులకు ఇస్తున్న బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ.14 వేల నుంచి రూ.15,400లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ హయాంలో శారద పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ స్థలంలో పీఠం నిర్మించిన బిల్డింగ్‌ని కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. టూరిజం శాఖకు కేటాయిస్తున్న 4 వేల ఎస్ఈడీ టిక్కెట్లు రద్దు చేస్తూ టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



బంగాళాఖాతంలో అల్పపీడనాల సీజన్ జోరుగా సాగుతోంది. ఇప్పటికే పలు అల్పపీడనాలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు మంచి వర్షాలనిచ్చాయి. తాజాగా, బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ నెల 21 నాటికి దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ ఈ నెల 23 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రవేశించి అల్పపీడనంగా బలపడుతుందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. అంతేకాకుండా, ఆ తర్వాత 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. దీని ప్రభావం ఏపీపై ఉంటుందని... నవంబరు 27, 28 తేదీల్లో రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, రైతులు ఇప్పటి నుంచే వ్యవసాయ పనులకు సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

## ఈ ఎన్నికల్లో సంతాల్ గిరిజనులే కీలకం



ఝూర్ఖండ్‌లో తొలి విడత పోలింగ్ పూర్తి కావడం వల్ల రెండో విడతపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఈ నెల 20వ తేదీన రాష్ట్రంలోని మిగిలిన 38 స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో గిరిజన ప్రాంతాలు అధికంగా ఉండటం వల్ల ఝూర?ండ్ ముక్తి మోర్చాకు (జేఎంఎం) అత్యంత కీలకం కానుంది. ఇక్కడి ఫలితాలే వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని ఎవరు పాలించేదీ తేల్చనున్నాయి. ఈ ప్రాంతంలోని మొత్తం 38 సీట్లలో 18 సీట్లలో ఫలితాలను సంతాల్ గిరిజనులే తేలుస్తారు. జేఎంఎంకు ఈ ప్రాంతం కంచుకోట కావడమే కాకుండా ఈసారి రక్త సంబంధీకుల మధ్య పోటీ నెలకొనడం ఆసక్తికరంగా మారింది.

### కుటుంబాల పోటీ

ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బర్హైట్ నుంచి బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన మరో నియోజకవర్గం దుంకా నుంచి ఈసారీ ఆయన సోదరుడు బసంత్ సోరెన్ పోటీ చేస్తున్నారు. హేమంత్ గతంలో దుంకాను వదులుకోవడం వల్ల బసంత్ ఉప ఎన్నికల్లో గెలిచారు. జమాలో హేమంత్ వదిన సీతా సోరెన్ బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. ఆమె ఇటీవలే జేఎంఎం నుంచి బీజేపీలోకి మారారు. గాండేయ్‌లో హేమంత్ సతీమణి కల్పనా సోరెన్ పోటీ చేస్తున్నారు. ఇక్కడ గిరిజనులు, ముస్లింలు కలిపి 40శాతందాకా ఉన్నారు. ఇదే కల్పన బలం.

### సంతాల్ పరగణ

సంతాల్ పరగణ నుంచి ఝూర?ండ్‌కు ముగ్గురు ముఖ్యమంత్రులు అయ్యారు. ఆరుగురు మంత్రులుగా పని చేశారు. ఈ ప్రాంతంలో గిరిజన సెంటిమెంటును జేఎంఎం ప్రస్తావిస్తోంది. బంగ్లాదేశీల వలసలను బీజేపీ ప్రచారాస్త్రంగా మలుచుకుని ప్రచారాలు చేసింది. గత ఎన్నికల్లో సంతాల్‌ల ప్రాబల్యమున్న 18 సీట్లలో జేఎంఎం 9, కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకున్నాయి. బీజేపీ నాలుగు సీట్లే దక్కించుకుంది. 81 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఝూర?ండ్?లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 13న 43 స్థానాలకు పోలింగ్ జరగగా, 20న మిగతా నియోజక వర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్? 23న ఓట్స్ కౌంటింగ్ జరగనుంది. ఇక ఈ ఎన్నికల్లో ఎన్?డీఏ, ఇండియా కూటమి మధ్య ద్విముఖ పోరు జరగనుంది. 2019లో పోగొట్టుకున్న అధికారాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఝూర?ండ్ ముక్తి మోర్చా(జేఎంఎం)– కాంగ్రెస్ కూటమి హోరాహోరీగా పోరాడేందుకు సిద్ధమైంది.

# అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదు

-మొదటిపేజీ తరువాయి

అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ ధరను ప్రధాని మోదీ రూ.1200కు చేర్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మాత్రం రూ.500కే గ్యాస్ సిలిండర్? ఇస్తున్నామని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చారానని ప్రశ్నించారు.

### ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చడమే తమ కర్తవ్యం

"ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించారు. మమ్మల్ని దీవించి పదవులు ఇచ్చిన మిమ్మల్ని ఆదుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా ఉండలేదు. ఇందిరమ్మరాజ్యంలో మాత్రం ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు కార్యాచరణ చేపట్టాం. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తం చేయటంలో కాళోజీ పాత్ర ఎంతో ఉంది. ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశాం. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జి మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులు సాధించుకున్నారు." అని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు.

### రూ.2 లక్షలలోపు రుణమాఫీని మాఫీ చేస్తాం

మహిళలపై సిలిండర్, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీల ఆర్థిక భారం తగ్గించామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఇప్పుడు మిగులుతున్న డబ్బులను పిల్లల చదువులకు ఖర్చు చేసుకుంటున్నారని హర్షించారు. మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15లోపు రూ.2 లక్షల లోపు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. వరంగల్? గడ్డ నుంచే మరోసారి మాట ఇస్తున్నామని.. రూ.2 లక్షలలోపు రుణమాఫీ రైతులందరికీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ వర్తించలేదన్నారు. సమస్య పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేస్తామని తెలిపారు. కేసీఆర్ మాట ఇచ్చి పదేళ్లలో కూడా రుణమాఫీ పూర్తి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం మాత్రం ఆర్నెళ్లలోనే



రుణమాఫీకి రూ.18 వేల కోట్లు కేటాయించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. "రాహుల్ గాంధీని చూసి కేసీఆర్‌బుద్ధి తెచ్చుకోవాలి. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మోహం చూడవా అధికారం ఇస్తే దోచుకోవటం.. ఓడిస్తే ఫామ్‌హౌజ్‌లో దాచుకోవటం. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావటం లేదు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదు. మూడుసార్లు అధికారం దక్కపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల కోసం సూచనలు ఎందుకు చేయట్లేదు.

### తెలంగాణను అవమానించిన మోదీకి ఊడిగం చేస్తున్నారు

తెలంగాణను అవమానించిన ప్రధాని నరేంద్రమోదీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కిషన్ రెడ్డిని సికింద్రాబాద్ ప్రజలు రెండుసార్లు గెలిపిస్తే వారిని ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించిన బీజేపీ నేతలు మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తాము చక్కదిద్దుతున్నామన్నారు. మహిళలకు రూ.1 లక్ష మేర వడ్డీ లేని రుణాలు ఇస్తామన్నారు. వారిని లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. తెలంగాణ ప్రజలు పది నెలల కాలంలో ఎంతో కోల్పోయారని చెబుతున్నారని, కానీ వారు కోల్పోయిందేమీ లేదన్నారు. పైగా కోల్పోయిన స్వేచ్ఛ, స్వాతంత్రాలు దొరికాయన్నారు. కేసీఆర్ ఇంట్లో మాత్రం నలుగురు వ్యక్తులు ఉద్యోగం కోల్పోయారని చురక అంటించారు. రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి పదేళ్లలో కూడా చేయలేకపోయాడని కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తాము పది నెలల కాలంలోనే రూ.18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. కేసీఆర్ బయటకు ఎందుకు రావడం లేదు... ఒక్కసారి ఓడిస్తే ప్రజల మొహం చూడరా? అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే వారి మధ్యకు ఎందుకు రావడం లేదో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణ అభివృద్ధిలోకి వచ్చినట్లే అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులను కిరాయి రౌడీలతో అడ్డుకుంటోందని ఆరోపించారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. పది నెలల కాలంలో తాము 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని తెలంగాణ ప్రజలంతా కోరుకున్నారన్నారు. తమను దీవించి పదవులు ఇచ్చిన ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమదే అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత పదేళ్లు మనసొప్పలేదని విమర్శించారు. తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో కాళోజీ పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. తాము పట్టుదలతో కాళోజీ క్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు.

### కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన సీఎం

అంతకుముందు హనుమకొండలో కాళోజీ కళాక్షేత్రాన్ని సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించారు. కాళోజీ కళాక్షేత్రంలో ఫొటో ప్రదర్శనను సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కాళోజీ జీవిత విశేషాలు తెలిపేలా కళాక్షేత్రంలో ఫొటో గ్యాలరీని ఏర్పాటు చేశారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు సీఎం ప్రారంభించారు. అంతకు ముందు హైదరాబాద్? నుంచి హెలికాప్టర్?లో హనుమకొండకు చేరుకున్న సీఎం రేవంత్? రెడ్డికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి, సీతక్క ఘనస్వాగతం పలికారు. కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన అనంతరం, హనుమకొండలో ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు

-మొదటిపేజీ తరువాయి

దాఖలయ్యాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ సవరణ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు సైతం ఇదే విషయాలను వెల్లడిస్తున్నాయని వాదించారు. ఎంతో మంది విద్యార్థులు పీహెచ్‌డీలు చేసి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని.. కానీ గత 20ఏళ్లుగా లెక్చరర్ల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడలేదని తెలిపారు.

### ప్రతిభ ఉన్నవాళ్లకు ఉద్యోగం దక్కలేదు

కానీ ప్రభుత్వం 2016 ఫిబ్రవరి 26న జీఓ 16 ద్వారా తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిందని వాదించారు. కాంట్రాక్టు ఉద్యోగులను సైతం నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారని.. ప్రతిభ ఉన్న వాళ్లకు కాకుండా పైరవీల ద్వారా వచ్చిన వాళ్లు కాంట్రాక్టు ఉద్యోగులుగా చేరారన్నారు. అలాంటి వారిని ఇప్పుడు జీఓల ద్వారా క్రమబద్ధీకరించడం వల్ల ప్రతిభ ఉన్న వాళ్లకు అవకాశం దక్కడం లేదన్నారు. క్రమబద్ధీకరణను కొట్టివేసి.. నోటిఫికేషన్ల ద్వారా నియామకాలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయొద్దని సుప్రీంకోర్టు 2006లోనే తీర్పు వెలువరించిందని.. అయినా ప్రభుత్వం సెక్షన్ 10ఏను తీసుకురావడం ఆర్టికల్ 14,16, 21 ప్రకారం విరుద్ధమని పిటీషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు.

### 2009 నుంచి విధుల్లో ఉన్నారు.. ఇప్పుడు తొలగిస్తే

రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్ 101 ప్రకారం పాలనలో సౌలభ్యాల కోసం సవరణ తీసుకొచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని అడ్వకేట్ జనరల్ వాదించారు. గతేడాది ఏప్రిల్ 30న 5,544మంది కాంట్రాక్టు ఉద్యోగులను వయసు, తదితర నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించినట్లు కోర్టుకు తెలిపారు.



2009 నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వాళ్ల పనితీరు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని క్రమబద్ధీకరించారని తెలిపారు.

ఈ దశలో వాళ్లను ఉద్యోగం నుంచి తొలగిస్తే ఎన్నో ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందని క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగుల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులు 2009 నుంచి విధులు నిర్వహిస్తున్నారంది. దాదాపు 15ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వాళ్లను ఇప్పుడు విధుల నుంచి తొలగించడం సరికాదంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ తీర్పును ఇస్తున్నట్లు పేర్కొంది.

### ఇక మీదట నియామకాలు చేపట్టవద్దు

కాంట్రాక్టు ఉద్యోగులను ఇష్టారీతిన తీసుకొని.. ఆ తర్వాత వాళ్లను క్రమబద్ధీకరించే విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కోర్టు తెలిపింది. కానీ ఇప్పటికే క్రమబద్ధీకరించిన కాంట్రాక్టు ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని వాళ్లను తొలగించొద్దని పేర్కొంది. ఇక మీదట చేపట్టే నియామకాల విషయంలో నోటిఫికేషన్లు వెలువరించి ఉద్యోగాలు భర్తీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### మొత్తం 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులు

రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

# ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్‌కు మైలేజ్?

-మొదటిపేజీ తరువాయి

అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి. మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలతో పోలిస్తే జనానికి చేరువవ్వడంలో వెనుకబడిపోయామని ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా ఎంతో చేస్తున్నా అది వెళ్ళాల్సినంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్ళడం లేదన్న భావనలో ఉన్నారట. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నా..ప్రతిపక్షాలు మాత్రం తప్పుడు ప్రచారం చేస్తూ జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని భావిస్తోందట తెలంగాణ ప్రభుత్వం.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, వరి పంటకు 500రూపాయల బోనస్ వంటి హామీలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయని చెప్తోంది కాంగ్రెస్. ఇక మహిళా సంఘాలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చామంటున్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఓ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నారట. ఈ ఏడాది కాలంలో దాదాపు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. కానీ ఇవేవీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ ఇంకా చాలా మందికి రైతు రుణమాఫీ కావాల్సి ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. 80శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మెజార్టీ రైతులకు రుణమాఫీ జరిగినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్న భావనలో ఉందట ప్రభుత్వం. ఇక త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తారట. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 ఇళ్ల చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయం



తీసుకోగా.. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడికి 5 లక్షల రూపాయలను చెల్లించేందుకు నిధులను కూడా సిద్ధం చేస్తున్నారట. రైతు భరోసా విధివిధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఇవ్వగానే ఎకరాకు ఏడాదికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయల ఇచ్చేందుకు కూడా గైడ్ లైన్స్ రెడీ అవుతున్నాయట. కానీ ఈ విషయాలన్నీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 26 రోజుల పాటు పెద్దఎత్తున విజయోత్సవాలు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రజా విజయోత్సవాల్లో ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రచారం చేయాలని భావిస్తున్నారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు



-మొదటిపేజీ తరువాయి

క్రమంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. ముఖ్యంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అధికంగా చలి తీవ్రత ఉందని రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశముందని తెలిపారు. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఉష్టోగ్రతలు సాధారణంగానే ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 12.7 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయయి. రాబోయే రోజుల్లో ఇంకా ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశముంది. రాబోయే 5 రోజుల పాటు ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్, మెదక్, పటాన్‌చెరు ప్రాంతాల్లో సాధారణ కంటే ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉంది – ధర్మరాజు, హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి

ఈశాన్య రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడం వల్ల నవంబరు నుంచి చలి తీవ్రత ఎక్కువుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఈ కారణంగానే ఈ నెల నుంచి మంచు కురుస్తున్నట్లు ఆయన వివరించారు. తూర్పు, ఈశాన్య ఈదురు గాలుల ప్రభావం కూడా రాష్ట్రంపై అధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ గాలిలో తేమ అధిక శాతం ఉంటున్న కారణంగా అవి ఉత్తర తెలంగాణలోకి ప్రవేశించగానే పొగ మంచు పడటం మొదలవుతుందని వివరించారు. ఈ పవనాలు దక్షిణ భారతం నుంచి మధ్య, ఉత్తర భారతం వైపుగా సాగుతాయని చెప్పారు. పిల్లలు వృద్ధులు జాగ్రత్త వహించాలి : శీతాకాలంలో చలి తీవ్రత ఉదయం 4.30గంటల నుంచి ఎక్కువగా ఉంటుందన్న ఆయన దట్టమైన పొగ మంచు కురుస్తూ ఉంటుందని తెలిపారు. సూర్యరశ్మి పెరుగుతున్న సమయంలో మంచు పోతుందన్నారు. శీతాకాలంలో చిన్న పిల్లలు, వృద్ధులు వేడి పానీయాలు తీసుకోవాలని సూచించారు. ముదురు రంగు దుస్తులు ధరించాలన్నారు.

## దేశంలోనే తొలి మిథనాల్ తయారీ ప్లాంట్



సింగరేణి మరో కొత్త వ్యాపార సంస్థను సిద్ధం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ఈ సంస్థకు చెందిన థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా గాలిలోకి వెలువడే కార్బన్ డయాక్సైడ్ నుంచి మిథనాల్ తయారీ ప్లాంట్‌ను ప్రయోగాత్మకంగా నిర్మిస్తోంది. కోల్ ఇండియా ప్రైవేటు సంస్థలతో కలిసి చేసిన ప్రయోగం సఫలమైతే భారీ మిథనాల్ యూనిట్ స్థాపించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలోని మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో గల సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రం పక్కనే ఈ ప్లాంటును నిర్మిస్తోంది. థర్మల్ విద్యుత్కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుంచి రోజుకు 500 కేజీల కార్బన్ డైయాక్సైడ్ ను సేకరించి, హైడ్రోజన్ తో కలిపి చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందేలా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్కేంద్రంలో బొగ్గ మండించగా వాటి ఉద్గారాలను వాతావరణంలో కలవకుండా నివారించడానికి ఇ. ఎస్. పి. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పింది. థర్మల్ ప్లాంట్ చిమ్నీకి అనుబంధంగా ప్లాంట్ నిర్మాణం జరుగుతోంది. సింగరేణి నిర్మాణ సారధ్యంలో కోల్ ఇండియా అనుబంధ యూనియన్ అయిన సీఎం పీడీఐఎల్ ఆర్థిక సహకారంతో నిర్మాణం చేపట్టారు. నిర్మాణ బాధ్యత, ప్లాంట్ నిర్వహణను బెంగుళూరుకు చెందిన జవహర్ లాల్ సెంటర్ ఫర్ అడ్వాన్సుడు సైంటిఫిక్ రీసెర్చ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అప్పగించింది. దీని నిర్మాణం వచ్చే నెల 31 నాటికి పూర్తికానుంది. త్వరలో ఇది లాంఛనంగా ప్రారంభం కానుంది.

### వివిధ సంస్థలకు విక్రయం:

మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్ , సింథటిక్, ఫైబర్ వస్త్రాలు, ప్లైవుడ్, పెయింట్ల తయారీలో విస్తృతంగా వినియోగిస్తారు. మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు అమ్ముకునే అవకాశం ఉందని సీఎండీ బలరాం ఈ సందర్భంగా చెప్పారు. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. దేశీయంగా ఈ ప్రాజెక్టు విజయవంతమైతే సంస్థకే కాకుండా దేశానికి సైతం ఆర్థికంగా లబ్ధి చేకూరే అవకాశాలను వివరించారు.

## అధికారులు తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడం వల్ల ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే రిపోర్ట్? ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి 3 నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తామన్నారు. రోడ్లు, పార్కులు ఆక్రమణకు గురైనట్లు కంప్లైంట్?లు : "పద్మావతి లేఅవుట్?నకు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడినట్లుగా కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు, పార్కులు కబ్జాకు గురైనట్లు కంప్లైంట్?లు వచ్చాయి. విచారణ చేసి అవి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది" అని కమిషనర్? రంగనాథ్ తెలిపారు.

"అమీన్‌పూర్ మున్సిపాలిటీ(పురపాలక) పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో చెరువులు, రోడ్లు, పార్కులు ఆక్రమణకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి కంప్లైంట్?లు వస్తున్నాయి. ఆ ఫిర్యాదులన్నింటిపైనా పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని కంప్లైంట్?లు వస్తున్నాయి. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం"–రంగనాథ్, హైడ్రా కమిషనర్? చెరువుల పునరుద్ధరణే ప్రధాన అజెండా : చెరువుల పునరుద్ధరణ అనేది తమ ప్రధాన అజెండాగా పెట్టుకున్నట్లుగా రంగనాథ్ తెలిపారు. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తామని వివరించారు. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్? వెల్లడించారు.

## సంపాదకీయం

# అనవసర గర్భసంచి తొలగింపులను ఆపలేమా?

అమెరికాలో 'గర్భసంచి తొలగింపు' ఆపరేషన్‌లు ప్రతి 10,000 మందిలో 55 మందికి జరిగితే, ఇంగ్లండ్‌లో కేవలం 20 మందికి మాత్రమే జరిగాయి. కానీ ఎంతో అభివృద్ధి చెందినవిగా, ఘనంగా చెప్పుకుంటున్న మన రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రం 10,000 మందిలో 920 మందికి ఈ ఆపరేషన్‌లు జరగడం దారుణం. అది కూడా స్త్రీలకు 29 ఏళ్ల వయస్సులోనే ఈ ఆపరేషన్లు చేస్తున్నారంటే, స్త్రీల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. సమాజంలో స్త్రీల ఆరోగ్యం నిర్లక్ష్యం చేయబడుతోంది అనేది ఒక వాస్తవం. సమాజంలో స్త్రీ ఆరోగ్యానికి ఇచ్చే విలువ, ఆ స్త్రీకి సమాజం ఇచ్చే ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల తక్కువగా చూడబడే స్త్రీ ఆరోగ్యం విలువ కూడా తక్కువగానే ఉంటుంది. ఒకప్పుడు బాగా పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సైతం ఇప్పుడు నిర్వీర్యమై పోయాయి. ఈ రోజున స్త్రీల శరీరాలు ప్రయోగ శాలలుగా మార్చబడ్డాయి. ఆధునిక వైద్యం వాణిజ్యంగా మారిపోయిన తర్వాత ప్రజలకు వైద్యం అనేది అందని ద్రాక్ష పండే అయింది. ప్రభుత్వాసుపత్రులు నామమాత్రమైపోయిన ఈ సందర్భంలో ప్రభుత్వాలు స్త్రీ ఆరోగ్యానికి ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నాయో పరిశీలిస్తే, ఆశ్చర్యకరమైన వాస్తవాలు కనబడతాయి. వైద్యులు స్త్రీల జీవితాలతో, ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఈ సందర్భంలో డా.సామవేదం వెంకట కామేశ్వరి, సూర్యప్రకాశ్ దంపతులు 2001లో మెదక్ జల్లా సదాశివపేటలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నప్పుడు మునిపల్లె మండలంలోని దాదాపు 20 గ్రామాల్లో 171 మందికి గర్భసంచిలు అతి పిన్న వయస్సులోనే తొలగించారని తెలుసుకున్నప్పుడు ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ ఘోరమైన అన్యాయాన్ని ఎలాగైనా ఆపాలనే పట్టుదలతో చిత్తశుద్ధితో గా×ఖీజు ఎ=+ సంస్థ ద్వారా మెడికల్ ఎథిక్స్ విభాగంలో దీన్ని ఒక కేసు కింద తీసుకుని (2009-12) మధ్య కాలంలో ఈ అంశాన్ని చర్చించింది. "గర్భసంచిని కాపాడుకుందాం సమాజాన్ని బలపరుద్దాం "అనే పుస్తకాన్ని మొదట 2017 సంవత్సరంలో ప్రచురించారు. తెలంగాణా ప్రభుత్వ సహకారంతో 2018 సంవత్సరం జనవరి నుండి ఆగస్టు వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరోగ్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు, మహిళా సమాఖ్య సభ్యులకు, 81 గ్రామాల్లో 16000 మందికి పైగా స్త్రీలకు పెద్ద ఎత్తున గర్భసంచి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంతేగాక రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక పాఠశాలల్లో, కాలేజీలలో విద్యార్థినులకు గర్భసంచి ప్రాధాన్యత గూర్చి వివరించారు. ఇక జాతీయ స్థాయిలో దేశంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.ప్రాదివాలా ధర్మాసనం 2023 ఏప్రిల్ 5న గర్భసంచి తొలగింపు ఆపరేషన్లను కట్టడి చేస్తూ 3 నెలల కాల వ్యవధిలో రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖకు మార్గదర్శకాలు జారీ చేసింది. అయినా ఇంతవరకు క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు అమల్లోకి రాలేదు. వీరి కృషి ఫలితంగానే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకాలలో, అప్పటివరకు విచ్చలవిడిగా అమలవుతున్న అనవసర గర్భసంచిల ఆపరేషన్లను గతంలో 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలగించింది. ఈరోజున వైద్యరంగం లో ఎన్నో పరిశోధనలు జరుగుతున్నప్పటికి, ఆధునిక వైద్య వ్యవస్థ, పునరుత్పత్తి విషయంలోనూ, స్త్రీల ఆరోగ్య విషయం లోనూ నిర్లక్ష్యం చేయబడుతోంది. సాధారణంగా వారు ఎదుర్కొనే తెల్లబట్ట, దురద, దుర్వాసన, పొత్తి కడుపు నెప్పి, ఒళ్లు నొప్పులు, నీరసం లాంటి కారణాలతో స్త్రీలు గర్భసంచిని తొలగించుకుంటున్నారు. దీనివల్ల స్త్రీల జీవితాలు మరింత దుర్భ రంగా మారుతున్నాయి దాన్ని ఎవరు సరిచేస్తారు? తొలగించిన అవయవాల పనులను అవి స్రవించే హార్మోన్లలను ఎలా భర్తీ చేస్తారు? అయితే, వీటన్నిటి వెనక సామాజిక, ఆర్థిక సాంస్కృతిక దృక్కోణాలు ఉన్నాయి. స్త్రీకి తన శరీరం మీద, తన ఆరోగ్యం పట్ల నిర్ణయాధికారం లేదు. అందువల్లనే స్త్రీల ఆరోగ్యంపై పురషుడి పెత్తనం, సమాజం అదుపు ఉంటాయి. స్త్రీ పిల్లల్ని కనాలా!వద్దా! కంటే ఎంతమందిని కనాలి? ఎవరిని కనాలి? (ఆడ,మగ) అనే విషయాలలో నిర్ణయం పురుషుడిదే. స్త్రీల ఆరోగ్యం గురించి పట్టించుకోని ఈ ప్రభుత్వాలు, ఈ వ్యవస్థలు స్త్రీలు ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో శాసిస్తుంది. కాబట్టి వ్యవస్థీకృతం చేయబడ్డ ఈ సమాజంలోనే స్త్రీ మనుగడ సాగించాల్సి వస్తోంది. దానికి తోడు స్త్రీల అవగాహన లేమి సామాజిక, ఆర్థిక పరిస్థితులు కారణాలుగా ఉంటున్నాయి'. వెనకబడిన సామాజిక వర్గాల వారి పరిస్థితి కూడా ఇందుకు దోహదమవుతోంది. స్త్రీలు తమ ఆరోగ్యం గురించి, గర్భసంచిలను అనవసరంగా తొలగించటం లాంటి విషయాల గురించి, ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను నిలదీయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల్లో స్త్రీలు పోటీ చేయ డం ద్వారా రాజకీయంగా కూడా సవా ల్ చేయవచ్చు. ఈ పనిని నేడు ఉనికిలో ఉన్న రాజకీయ పార్టీలు పట్టించుకునే స్థితిలో లేవు. డాక్టర్.కామేశ్వరి లాంటి ఔత్సాహికులైన వైద్యులు వ్యక్తిగత స్థాయిలో చిన్న సంస్థ ద్వారా చేసే ప్రయత్నానికి మహళలు, స్త్రీల సమస్యల కోసం పనిచేసే మహిళా సంఘాలు ముందుకు వచ్చి తమ తోడ్పాటును అందించటం చాలా అవసరం. ఈనాడు లాటిన్ అమెరికా, క్యూబా లాంటి దేశాలు ఇంటిపని, పిల్లల పెంపకం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందో ళన చేపడుతున్నాయి. అబార్షన్ హక్కు స్త్రీలకు ఉండాలని, పిల్లలు కనా లా!వద్దా! అనేది స్త్రీలే నిర్ణయించుకోవాలని పోరాడుతున్నా యి. అందువల్ల స్త్రీల సమస్యలపై జరిగే ఈ పోరా టాల నుంచి స్ఫూర్తి పొంది దీన్ని రాజకీయ సమస్యగా గుర్తించి స్త్రీల హక్కులకై పోరాడడం ద్వారా నే స్త్రీల ఆరోగ్య హక్కును సాధించుకోవాల్సి వుంది.

# వైద్యులకు రోగులకు వారధులు



ప్రజలు, ప్రభుత్వాలు ఫార్మసిస్ట్ ల గురుతర సేవలను గుర్తించటానికి, ఫార్మసిస్ట్ లు తమను తాము పునరంకితం చేసికొనటానికి ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) నవంబర్ మూడవ వారాన్ని జాతీయ ఫార్మసీ సప్తాహం గా ప్రతి ఏటా పాటిస్తున్నది. అంటే జాతీయ ఫార్మసీ వారోత్సవాలను నవంబర్ 16, నుండి నవంబర్ 22 వరకు ఏటా జరుపు కుంటారు. ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ఢిల్లీ ఫార్మాస్యూటికల్ ట్రస్ట్ సంయుక్తంగా వృత్తిపరమైన ఔషధ తయారీదార్ల ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఔషధం లేనిది చికిత్స లేదు. ఔషధ పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, పంపిణి, నిలువ, వితరణ, పర్యవేక్షణ, గుణదోష నిర్ధారణ వంటి అన్ని దశలు ఫార్మసిస్ట్ ల పరిధిలోని అంశాలు. భారతదేశంలో 11.25 లక్షల ఫార్మసిస్ట్ లు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారు. దేశంలోని ఫార్మసిస్ట్ లందరికి 1939లో ఏర్పడిన ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) ప్రాతినిధ్యం వహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డ్రగ్ టెక్నికల్ అడ్వైసరీ బోర్డ్ సభ్యురాలుగా ఐ పి ఏ ప్రభుత్వానికి మార్గదర్శనం చేస్తుంది. ఐరోపా ఖండ వాసుల వలసలతోనే దేశంలోనికి అలోపతి వైద్యం ప్రవేశించింది. ఫార్మసి వృత్తి బ్రిటన్ లో అపోతెకరీ నుంచి, కెమిస్ట్ డ్రగిస్ట్ వంటి దశలను దాటి ఫార్మసిస్ట్ గా పరిణమించింది. దేశంలో మొదటి అలోపతి జెనరల్ హాస్పిటల్ 1664లో మద్రాస్ లో ఏర్పాటు కాగా, మొదటి కమ్యూనిటి ఫార్మసి 1811లో కోల్‌కతాలో ప్రారంభం అయింది. ఆసియా లోనే తొలి ఫార్మసి కళాశాల గోవా లోని పంజింలో 1842లో పోర్చుగీస్ ప్రభుత్వం వారిచే ప్రారంభమైంది. ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ద ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ నానా పాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా, వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగు పరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా? ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగు పరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించ బడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గ నిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడానికి మందులు వాటి వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచం లోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మా సిస్టులు కృషి సల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగు పరచి, రోగుల భద్రతను నిర్ధారించే మరియు పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్ లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మా సిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం మరియు నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగిని హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పని చేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా చాలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవ పరంగా వారు డాక్టర్ కంటే ఏ మాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యుల వద్దకు వెళ్లలేని, వైద్యం చేయించు కోలేని నిరు పేదలకు, ఔషధాలను అందించడం లోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. ఫార్మాసిస్టును కూడా ఒకరకంగా వైద్యుడి లాగే తెల్లటి కోటు ధరించి, మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షక నిపుణుడిలా భావించవచ్చు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవయవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో గుర్తించింది. 1912 సంవత్సరం లోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపు కోవడానికి ఎంపిక చేయ బడి, అప్పటి నుండి ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రారంభించ బడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్య కరమైన జీవనానికి సలహా ఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునెలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగు పరచడం, సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు మరియు వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. జాతీయ ఫార్మాసిస్ట్ వారోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, వలసిన వారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన, అమూల్య సేవలు అందిస్తున్న, వారి ప్రతిభావంత మైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ప్రధానంగా ప్రస్తుత పరిస్థితులలో కరోనా వైరస్ యొక్క వ్యాప్తిని ఆపడానికి ఫార్మసిస్ట్‌లు అవిశ్రాంతంగా కృషి వెల కట్టలేనిది. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం, పంపిణీ చేయడం, కుటుంబ సభ్యులకు దూరంగా, స్వార్థం మరిచి, మానవ సేవే పరమార్థంగా, ఈ క్లిష్ట సమయంలో ఫార్మసిస్టులు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించి, కృతజ్ఞతలు ప్రకటించాల్సిన సమయం ఇది.

# విద్యాశాఖలో భళారే విచిత్రం..!



ప్రవీణ్ ప్రకాష్ లాంటి వ్యక్తి విద్యా శాఖ నుంచి నిష్క్రమిస్తే ప్రభుత్వ పాఠశాలలు బతికి బట్టకడతాయని, ఉపాధ్యాయులు కొన్ని నిముషాల పాటైనా ఆక్సిజన్ పీల్చుకోవచ్చని అందరూ భావించారు. పాఠశాలల్లో విద్యాబోధన మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుందని భావించారు. అధికారుల మితిమీరిన జోక్యం వల్ల మరుగున పడిన బోధనను తిరిగి కొనసాగించవచ్చని ఉపాధ్యాయ లోకం కళ్లకు వత్తులు వేసుకుని చూసింది. ఐదు నెలల కిందట రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరాక అందరూ ఆ దిశగా ఆశపడ్డారు. అయితే పేరుకు ప్రవీణ్ ప్రకాష్ వెళ్లిపోయాడు కానీ ఆయన నాటిన విత్తనాలు ఇప్పుడు మొలకెత్తాయి. ఉపాధ్యాయులను వేపుకుతినే కార్యక్రమాన్ని నిరాఘాటంగా కొనసాగించడానికి వారు ఉద్యుక్తులవుతున్నారు. గత ప్రభు త్వంలో పురుడుపోసుకున్న యాపులకు తోడు మరిన్ని టపాలు రావడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలనకు కొత్త నిబంధనలు తీసుకురావడం, ఉపాధ్యాయులకు చట్టబద్ధంగా సంక్రమించిన క్యాజువల్ లీవుల మంజూ రులో నిబంధనలు సృష్టించడం, హైస్కూల్, ప్రైమరీ స్కూళ్ల పని గంట లను హెచ్చించడం, రెసిడెన్షియల్ శిక్షణ, వీటన్నిటికీ తోడు పైలట్ ప్రా జెక్టు కింద పాఠశాల సమయాన్ని సా యంత్రం 5 గంటల దాకా హెచ్చిం చటం వంటి తిరోగమన విధానాలు అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని పాఠశాలల పని వేళల్ని పరిశీలిద్దాం! ప్రత్యేకించి దక్షణాది రాష్ట్రాల్లోనే కాకుండా అక్షరాస్యతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న కేరళలో ఉదయం 9.10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు, కొన్ని పాఠశాలలు 10 నుంచి 4 గంటల వరకు, ఉన్నత పాఠశాలల్లో 7.30 నుంచి 1.30 వరకు నిర్వహిస్తారు. విరామ సమయం తీసేస్తే అన్ని పాఠశాలల గరిష్ట పనివేళలు ఐదు గంటలు మాత్రమే! తెలంగాణలో ఉదయం 9 నుంచి 4.15 వరకు నిర్వహిస్తున్నారు. అలాగే తమిళనాడులో ఉదయం 9.నుంచి సాయంత్రం 4.10 వరకు నిర్వహిస్తారు. విద్యార్థుల్లో గాని ఏర్పడకుండా 5 పీరియడ్లకు పరిమితం చేసారు. అంతేకాకుండా ప్రతి పీరియడ్ కు మధ్య 10 నిమిషాల విరామం ఇచ్చారు. కర్ణాటకలో 8 నుంచి 1.30 వరకు, పాఠశాలలు నిర్వహిస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో అతిపెద్ద రాష్ట్రం ఉత్తర ప్రదేశ్‌లో 9.30 నుంచి 3.30 వరకు నిర్వహిస్తున్నారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో విద్యాబోధన నిర్వహిస్తున్న ఢిల్లీలో కూడా ఇటువంటి విపరీత ధోరణులు లేవు. రాష్ట్రంలో ఉపాధ్యాయులను మానసికంగా ఎలా చిందరవందర చేయాలా అనే అత్యుత్సాహం తప్ప బోధనలో నాణ్యతా ప్రమాణాలు ఎలా ప్రోది చేయాలా అనే లక్ష్యాలు కనుచూపు మేరలో కనిపించడం లేదు. పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు జరిపి పనివత్తిడి తగ్గించడమెలాగనే తార్కిక పునర్విమర్శకు బదులు గొడ్డు చాకిరిని ఎలా చేయించాలనే విధ్వంస పథక రచన జరుగుతోంది. ఆంధ్ర ప్రదేశ్‌లో పని వేళలు పెంచడానికి పైలట్ ప్రాజెక్టు చేపట్టడంలోని ఔచిత్యమేమిటి? ఇదొక భేతాళ ప్రశ్న! మానవ మేధస్సును చిదిమేసే ప్రక్రియ అది. పనివేళల హెచ్చింపు అనివార్యమని ప్రభుత్వం భావిస్తే తద్వారా సాధించదలచుకున్న లక్ష్యాలను చదువు చెప్పే ఉపాధ్యాయులకు మున్ముందు తెలియజెప్పాలి. అలా కాకుండా ఒక రహస్య అజెండాతో ముందుకెళ్లడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. పాఠశాల పనివేళలు ఎలా ఉండాలనేది విద్యార్థుల్లో అభ్యసన సంసిద్ధత, మానసిక పరిపక్వత, స్థానిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, ప్రజల జీవన విధానం వంటి అనేక అంశాలు ప్రతిక్షేపిస్తాయి. 70 శాతానికి పైబడి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రామాణికంగా తీసుకుని ప్రయోగాలు చేయాలి తప్ప అన్ని వసతులు కలిగిన పట్టణ ప్రాంతాలను బేరీజు వేయకూడదు. ఇప్పటికే ఆంగ్ల మాధ్యమ ప్రభావంతో తీవ్ర మానసిక ఒత్తిడి వల్ల విజ్ఞానం సన్నగిల్లి వస్తున్న అత్తెసరు ఫలితాలకు విరుగుడు కనుక్కోవాలి. పరిశోధన, విశ్లేషణ ఉత్తమ ఫలితాలకు మార్గం సుగమం చేస్తాయి తప్ప ఉపాధ్యాయులను చాకిరేవులో ఏకి పారేస్తే సాధ్యం కాదు. ఏడున్నర దశాబ్దాల కాలంలో ఇలాంటి విపత్కర పరిస్థితిని విద్యారంగం చవిచూడలేదు. ఇదొక అప్రకటిత ఎమర్జెన్సీ. ఉపాధ్యాయులపై ముప్పేట దాడి. అనుకూలమైన బోధనా సమయాన్ని యాపుల నిర్వహణకు, ట్రెయినింగులకు కుదువబెట్టి విద్యా బోధనను కుంగదీసే వ్యవహారానికి మంగళం పడాల్సిన అవసరం వుంది. మీదు మిక్కిలి ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత అవసరాలకు సెలవు తీసుకునే అవకాశాన్ని కూడా అధికారుల చెప్పుచేతల్లోకి తీసుకొంటున్నారు. ఉపాధ్యాయుడు కూడా ఒక సంఘజీవి. వారికి భౌతిక అవసరాలుంటాయి. వారిలో కూడా చీమూ నెత్తురు ప్రవహిస్తుంటుంది. వారికి కుటుంబాలుంటాయి. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య అవసరాల కోసం, తనకు జ్వరమో, తలనొప్పి వచ్చినా సెలవు వచ్చినా సెలవు పెట్టుకోవడానికి అధికారుల కాళ్లు మొక్కాల్సిన పరిస్థితి కల్పిస్తున్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో పాఠశాల లేదా మండలం యూనిట్‌గా తీసుకున్నపుడు 10 శాతానికి మించి సెలవు మంజురుచేయవద్దని అధికారులు ఆదేశించారు. మెడ మీద తల వుండే వారు ఇలా చెబుతారా..? ఉన్నత స్థానాల్లో వున్న వారు చట్టంతో పాటు మానవేయకోణంలోనూ ఆలోచించాలి. భౌతిక అవసరాలు ఎవరికీ చెప్పి రావు. అందుకోసమే ఆకస్మిక సెలవు (క్యాజువల్ లీవ్). అలాగని ఉపాధ్యాయులు బాధ్యతారహితంగా పాఠశాలలకు ఎగ నామం పెట్టరు కదా! మరి సెలవు హక్కు కాదనడం ఏంటి? ఉపాధ్యాయులకు కనీస మానవ హక్కులు కూడా వర్తించకుండా ప్రతిబంధకాలు సృష్టించడమేంటి? వ్యవస్థలను బలోపేతం చేసే సంస్కరణలను స్వాగతించాల్సిందే! కానీ అవి మొదటికి మోసం తెచ్చేవి కాకూడదు. అసంబద్ధ విధానాలకు స్వస్తి పలికి ఆచరణాత్మక, తులనాత్మక శాస్త్రీయ విధానాల బాటలో ముందుకెళ్లడం సర్వత్రా శిరోధార్యం!

బుధవారం 20 నవంబర్ 2024
అగ్నిధార
http://www.agnidharanews.com
నిజాల నిప్పు కణిక

# ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ప్రారంభం

## ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** అమనగల్ పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి, ఓ, ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరనికి

ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వర ప్రసాద్ రెడ్డి, ఈసందర్భంగా ఐక్యతఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి,ఓ,ఓ

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిభిరంతేది 19 నుండి 27 వరకుప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు కొనసాగుతుందనిమొదటిరోజు ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతున్నఉచిత కంటి శిబిరంలోమొదటి రోజు సాయంత్రానికి 430 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా



దాదాపు 220మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,26 మంది పేషంట్లు మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందనీ తెలియజేశారు.ఇంకా ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో,శంకర నెత్రాలయ వైద్యులు బైరం రాజు, ప్రశాంత్, బాను, మహేష్, వెంకటేష్ లతో పాటు

ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్,మల్లయ్య,మల్లేష్ నాయక్,రమేష్ గౌడ్,కొండల్ యాదవ్, రమేష్ నాయక్, కొండల్ రెడ్డి,రఘు,యాదయ్య, శేఖర్,శ్రీపతి, రవి యాదవ్ అభినవ్ రెడ్డి,శ్రీను,మహేష్, మల్లేష్ నాయక్, కళ్యాణ్, భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు సస్పెన్షన్

## ముత్తారం మండలంలో ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బంది సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, నవంబర్ - 19:** ముత్తారం మండలంలో పనిచేసే ఆరుగురు పంచాయతీరాజ్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం నాడు ముత్తారం ఎంపీడీవో కార్యాలయానికి ఉదయం 11.30 గంటలకు ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది విధులకు గైర్హాజరవడం గమనించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ రిజిస్టర్లు పరిశీలించగా ఆ సిబ్బంది అనుమతి లేకుండా చాలా రోజులుగా విధులకు గైరాజర్ కావడం గమనించిన కలెక్టర్ , పలుమార్లు ఆ సిబ్బందికి మెమోలు జారీ చేసినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముత్తారం మండలం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి.ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ వి.నరేష్, కార్యాలయ సభ ఆర్డినేట్ ఎండి.ఫయాజ్, ఎంపీడీవో కార్యాలయలో సిబ్బంది గా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్ , జైపాల్ లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు మరువలేని

## కాంగ్రెస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని భారత దేశ ప్రథమ మహిళ ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళు అర్పించరు సందర్భంగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేసింది అని దేశం కోసం వారు చేసిన సేవలను మరువలేనివి అన్నారు. అనంతరం వెల్దడం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మోతిలాల్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జయంతివేడుకలు



**అగ్నిధార న్యూస్ కామన్పూర్ :** మంగళవారం కమాన్పూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారతదేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ 107వజయంతి సందర్భంగా కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సయ్యద్ అన్వర్ మల్యాల తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగుసత్యం జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్, భూంపల్లి రాజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రఫీక్, సీనియర్ నాయకులు ఎండి ముస్తాక్, దాసరి గట్టయ్య,శెవ్వ శంకరయ్య, గడప కృష్ణమూర్తి ,పిన్ రెడ్డి కిషన్ రెడ్డి ,నగునూరి నర్సయ్య, ఇంతియాజ్, పిల్లి శేఖర్ ,ఆనవేణి లక్ష్మీరాజ్యం, మల్యాల మహేష్ ,పంజా సాయిరాం,బిల్లా కృష్ణ, గుంజపడుగు రవి ,మహమ్మద్ యూసుఫ్, కాసరవి ,ఇనగంటి శ్రావణ్, శౌకత్, మహమ్మద్ తాజ్ ,బొంపల్లి మల్లేష్, గెల్లు లింగయ్య , గుడిసెల స్వామి, చిప్పకుర్తి కనకయ్య ,చిప్పకుర్తి చంద్రయ్య, చాట్ల గట్టయ్య, నరిగే మల్లేష్ ,మాదాసు విజయ్ ,కాడిపల్లి సుమన్, మంతిని రామస్వామి,గర్రెపల్లి వెంకన్న,కమ్మగోని అనిల్,ఐలి సత్తయ్య,గొట్టె మల్లేష్,బత్తిని శ్రీటనివాస్,బోనాల సత్యం,నల్లెల్లి శంకర్,దాసరి రామస్వామి, చాట్ల గట్టయ్య, పాల్గొన్నారు..

# నిత్య అన్న ప్రసాదంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి



## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశా దీప్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** పవిత్రమైన కార్తీకమాసంలో శివ మాలలు ధరించిన శివస్వాములు భక్తి శ్రద్దలతో శివునికి పూజలు చేస్తారుకల్వకుర్తి పట్టణంలోని వెంకటేశ్వర దేవాలయంలో గురు స్వామి కార్వంగ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో శివ మాలలు ధరించిన శివ స్వాములకు మండల దీక్ష కాలం నిత్యఅన్నదానం కార్యక్రమం చేపట్టారు అన్నదానం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, తాండ్ర గ్రామస్థులు ఆశాదీప్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వారికీ స్వాములు శాలువాలు కప్పి,ఆశీర్వాదం అందించారు.అన్నదానం చేస్తున్న భక్తులకు గురు స్వామి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు మరియు స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిర గాంధీ జయంతి వేడుకలు

## మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండల కేంద్రంలో మన భారతదేశపు ప్రథమ మహిళ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళు అర్పించరు సందర్భంగా మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కొరకు కృషి చేశారు అని వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పేద ప్రజలకు దుపట్లు పండ్లు,బ్రెడ్,పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రవీందర్ యాదవ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జి ఎండి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్ , చుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగం, కాంగ్రెస్ పార్టీ , సీనియర్ నాయకులు హరి మోహన్ రెడ్డి,నూకం శేఖర్, మల్లేష్, శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జెసి



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణు సందర్శించారు. ఇక్కడ కొనుగోలు కేంద్రంలో విక్రయానికి వచ్చిన దాన్యాన్ని పరిశీలించారు. కొనుగోళ్ల నిర్వాహాణ తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్ల నిర్వాహాణలో జాప్యం చేయవద్దని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ వాసంతి ఉన్నారు.

# నాణ్యతలో నాసిరకం పనులు

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 19. :**ల మందమర్రి మున్సిపాలిటీలో అభివృద్ధి పేరిట జరుగుతున్న రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలలో నాణ్యత లోపం కనిపిస్తుంది. రోడ్డు నిర్మాణంలో వాడవాల్సిన గోదావరి ఇసుకకు బదులుగా వాగులోని ఇసుకను వాడుతున్నారు. లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ పాఠశాల ఓర్రగడ్డ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు వరకు నిర్మాణం జరుపుతున్న సిసి రోడ్డులో నాణ్యత లోపం బహిరంగగా కనిపిస్తుంది. జెనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకులు మాయ రమేష్, అసది సురేష్,యాదగిరి ప్రసాద్,మహేందర్ ల ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు కి నాణ్యతతో కూడిన నిర్మాణాలు చేపట్టాలని మంగళవారం రోజు వినతిపత్రం ఇచ్చారు.ఇట్టి సమస్య పై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.అలాగే పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుంది తెలిపారు. ప్రజాధనంతో చేపట్టిన పనులలో ప్రజలు భాగస్వామ్యం అయి నాణ్యతతో కూడిన పనులను ప్రజలు చేపించుకోవాలని అందుకోసం ప్రజలకు జెనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

# బాధితునికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మ రాశి పల్లి గ్రామానికి చెందిన పానుగంటి పరుషరములు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోనీ ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది ఆర్థిక పరిస్థితుల వలన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారునికి మంజూరైన 54 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాదులోని వారి కార్యాలయంలో బాధితునికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్ నేరటి రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రపంచం అంటే పసిపిల్లల ప్రపంచమే అన్నాడు శ్రీశ్రీ

## ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తిలో జరిగిన బాలోత్సవం పిల్లల జాతర ముగింపు సభలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొని ప్రసంగించారు. మహనీయుల జీవిత చరిత్రలు పిల్లలకు బోధించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని అంబేద్కర్ ,లెనిన్ ,నెల్సన్ మండేలా ,మహాత్మా గాంధీ, ఐన్స్టీన్ ,వివేకానంద ,లాంటి గొప్ప గొప్ప మేధావులు సైంటిస్టులు శాస్త్రవేత్తలు గొప్ప సామాజికవేత్తలు స్వతంత్ర పోరాట యోధులు లాంటి మంచి సమాజం కోసం ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప గొప్ప వాళ్ళ జీవిత చరిత్రలు పిల్లలకు బోధించాలని పిల్లల స్థాయికి దిగి పాఠాలు బోధించి నేర్పిన ఉపాధ్యాయులే ఉత్తమ ఉపాధ్యాయులని కొనియాడారు. ఒక మంచి కార్యక్రమం కల్వకుర్తిలో చేపట్టినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో,సిపిఎం నాయకులు ఆంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్,తది తరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను గుర్తించని ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి

## యువజన కాంగ్రెస్ నాయకులు నందు యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** గ్రామాల్లో ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీ లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు స్థానం కల్పించడం లేదు, కనీసం కమిటీ వేస్తున్నాం అని సమాచారం కూడా ఇవ్వకుండా కొంతమంది నాయకులు నాలుగు గోడల మధ్య వాళ్ళకి నచ్చిన వారికి కమిటీ లో అవకాశం ఇచ్చారు.

ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేయాలి అంటే గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయాలి, లేకపోతే గ్రామ ప్రజల ముందు ఏర్పాటు చేయాలి, కమిటీ వేస్తున్నాం అని కమిటీ లో ఉన్న సభ్యులు ఎవరెవరు అనేది గ్రామ ప్రజలకి బహిరంగంగ తెలియజేయాలి కానీ ఇప్పుడు ఆలా కాకుండా కొంతమంది నాయకులకు ఇష్టం వచ్చిన వారిని కమిటీ లో వేసి అంత



రహస్యంగా వేసుకున్నారు కమిటీ లో గ్రామ అభివృద్ధి, లబ్ది దారులకి ఇల్లు రావాలంటే గ్రామంలో ఉన్న ప్రతిపక్ష నాయకులకి కూడా అవకాశం కల్పించాలి, కానీ ఎవరికీ తెలియకుండా నాలుగు గోడల మధ్య రహస్యంగా ఇస్తానుసారంగా కమిటీ వేశారు పార్టీ అధికారంలోకి వచ్చి పది మాసాలు అవుతున్నా కనీస గుర్తింపు లేకుండా పోయిందని వాపోతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తాజా పరిణామాలతో షాక్ కు గురవుతున్నారు,పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అవహేళనలు, అవమానాలను ఎదుర్కొని పార్టీని నమ్ముకొని దశాబ్దకాలంగా పార్టీ జెండా మోస్తూ వచ్చాము, తీరా ఎన్నికలకు ముందు తమను పక్కనబెట్టి మీకు నచ్చిన వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంత వరకు సమంజ సమంటూ మండి పడుతునారు.నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులను కూడా ఆశించకుండా పార్టీ కోసం శ్రమపడిన తమకు పార్టీ నాయకత్వం ఇచ్చే గుర్తింపు ఇదేనా, గ్రామంలో మా వంతు పార్టీని కాపాడుతూ వచ్చాము వాపోతున్నాము గ్రామ ప్రజల కి ఎవరికీ తెలియకుండా, నాలుగు గోడల మధ్యలో వేసిన ఈ గుర్తింపు లేని కమిటీ ని రద్దు చేసేదాకా ఊరుకోము అని హెచ్చరిస్తున్నాము

# బ్యాంకర్ల, అటవీ శాఖ, కమ్యూనికేషన్ పై సమీక్షా సమావేశం

## మంత్రి జూపల్లి, కృష్ణారావు ఎంపీ మల్లు రవి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని రవీంద్ర భారత్ లో నిర్వహించిన బ్యాంకర్ల మరియు పర్యటక అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్ల పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి, డి సి సి బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి తో కలిసి ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి మాట్లాడుతూ, పార్లమెంట్ పరిధిలో ఎం ఎస్ ఎం ఈ లోన్స్ వీలైనంత తొందరగా పూర్తి, చేసి లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయాలన్నారు. జిల్లాలో కమ్యూనికేషన్ పూర్తి స్థాయిలో విస్తరణ జరపాలని మల్లు రవి సూచించారు పార్లమెంట్ పరిధిలోని నల్లమల్ల ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి జరిపి మౌలిక సదుపాయల రూప కల్పన తో తదితర అంశాలపై సంబందిత అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించాలి

**అగ్నిధారన్యూస్,సుల్తానాబాద్,నవంబర్ 19 :** విద్యార్థులను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్స హిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. హైదరాబాద్ కోట్ల విజయ భాస్కరెడ్డి స్టేడియంలో ఆదివారం జరిగిన యూత్ రోలర్ స్కేటింగ్లో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం సంప్రీత్ ఎనిమిదవ తరగతి విద్యార్థి 12 సంవత్సరాల 200 ప్లస్ డి విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని పుష్పగుచ్చం అందించి అభినందించారు. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, వారికి ఆసక్తి ఉన్న క్రీడల లో శిక్షణ తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్,శివ,సతీష్ పాల్గొన్నారు.

# టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిన మంథని మున్సిపాలిటీ



**అగ్నిధార న్యూస్ మంథని :**మంథని మున్సిపల్ పట్టణ ప్రజలకు సేవలు అందించుటకు టోల్ ఫ్రీ నెంబర్ 8500766261 ఏర్పాటు చేయడం జరిగిందని చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, కమిషనర్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని పట్టణంలోని పారిశుద్ధ్యం పనులు, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్, మున్సిపాలిటీ కి సంబంధించిన పనులను టోల్ ఫ్రీ నెంబర్ కు వాట్సాప్ చేస్తే మీ సమస్యలను పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# హత్య కుట్రపై సమగ్ర విచారణ చేయాలి

**- కుట్రదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- పోలీసులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫిర్యాదు**

**అగ్నిధార న్యూస్ మంథని :**తనను హత్య చేసేందుకు కుట్ర జరిగినట్లు కాటారం మాజీ జెడ్పీటీసీ, బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై సమగ్ర విచారణ చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 17న చల్లా నారాయణరెడ్డి ఒక వీడియో విడుదల చేశాడని, అందులో తనను హత్య చేసేందుకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శ్రీనుబాబులు కుట్ర చేశారని పేర్కొన్నారని అన్నారు. తాను కనుకునూరు వెళ్తున్నాననే సమాచారం చల్లా నారాయణరెడ్డికి తెలిపి తన హత్యకు పథకం రచించినట్లు పేర్కొన్నారని, సుమారు 70మందితో కలిసి బయలుదేరగా మార్గ మధ్యలో జరిగిన ప్రమాదంతో తాను వెనక్కి తగ్గినట్లు వీడియోలో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. అయితే వీడియోలో ఎన్నడు ఈ కుట్ర చేశారని, కనుకునూరు ఎన్నడు వెళ్లారనే విషయాలను వెల్లడించలేదని, ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేస్తే వాస్తవ విషయాలతో పాటు కుట్రదారులు ఎవరనేది తెలుస్తుందన్నారు. సమగ్ర విచారణ చేసి తన హత్య కుట్రలో బాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

# ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ సుమలతకు ఘనంగా సన్మానం




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని స్కల్ప్టర్స్ ఆధ్వర్యంలో మంగళవారంనాడు ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ సుమలతకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్ మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి యొక్క ధైర్యాన్ని సాహసాన్ని అలాగే తన పాపను రక్షించుకుంటూ యుద్ధం చేయడాన్ని కొనియాడుతూ... మన దగ్గరగా ఉన్న ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వారిని మహిళా పోలీసులను సన్మానించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని సంస్థ ఒక మంచి మెసేజ్ ఇవ్వడం అభినందనీయమన్నారు. అంత గొప్ప వీరవనితను ఆదర్శంగా తీసుకుని మా మహిళా కానిస్టేబుల్ ఉత్తమంగా పనిచేస్తుందని ఇంకా స్ఫూర్తినిస్తుందని ఇంపాక్ట్ గోదావరిఖని సంస్థను ప్రశంసిస్తూ విద్య వైపు ఎక్కువగా ఆలోచించి పోస్ట్ గ్రాడ్యుయేట్లనున పిహెచ్డీలను చేసేలా మీ సంస్థ ప్రోత్సహిస్తే బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో. అధ్యక్షుడు రమేష్ అబ్బా, కార్యదర్శి దేవి లక్ష్మీ నరసయ్య, సలహాదారులు వేరుకొండ కోటేష్ గౌడ్, సభ్యులు ఒరుగొండ విజయ శంకర్.. బుస ప్రదీప్. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ...గేట్ మీటింగ్




**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 19.:** మందమర్రి ఏరియా వర్క్ షాప్ లో ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో..గేట్ మీటింగ్ పిట్ కార్యదర్శి సి. హెచ్.పి శర్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ మీటింగ్ కు ముఖ్య అతిథులుగా..బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్. పాల్గొని మాట్లాడడం జరిగినది. ఈనెల 28వ తేదీన గుర్తింపు సంఘం,సింగరేణి అధికారుల సమక్షంలో కొత్తగూడెంలో స్ట్రక్చర్ సమావేశం జరుగునని,ఈ సమావేశంలో సింగరేణి కార్మికులకు సంబంధించినటువంటి అనేక అంశాలపై ఈ స్ట్రక్చర్ సమావేశం జరుగునని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీల డిమాండ్లను యాజమాన్యం ముందు పెట్టి, త్వరిత,గతిన పరిష్కారం చేస్తామని. ముఖ్యంగా పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ కోల్ ఇండియా మాదిరిగా.. యాజమాన్యమే చెల్లించాలని. సొంతింటి కల సహకారం నెరవేర్చాలని,వివిధ సమస్యలపై కొత్తగూడెంలో మీటింగ్ జరుగునని అన్నారు. అదేవిధంగా మందమర్రి ఏరియా స్ట్రక్చర్ సమావేశం అతి త్వరలో జరుగునని లోకల్ లో ఉండేటువంటి సమస్యలపై జనరల్ మేనేజర్ ఆఫీసులో ఏరియా స్థాయి సమావేశం జరుగునని అన్నారు .ఈ మధ్యకాలంలో సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు క్వార్టర్ల మరమ్మతులపై కాల యాపన చేస్తూ కమిషన్లకు ఆశపడి క్వాలిటీ లేకుండా మరమ్మతులు చేస్తున్నారని. సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై,కార్మికుడు ఏదైనా సమస్య చెప్పుకోనికి వస్తే స్పందించకుండా కాలయాపన చేస్తునా న్నరని మండిపడ్డారు. తక్షణమే సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు క్వార్టర్ల మరమ్మతులపై కాలనీలో ఉన్న వివిధ సమస్యలపై స్పంది ంచి,కార్మికులకు సహకరించాలని అన్నారు. అనంతరం ఏరియా వర్క్ షాపు సమస్యలపై ధర్నా చేసి యాక్టింగ్ డివైజియం కృష్ణారెడ్డి కి ,వినతి పత్రం ఇవ్వడం జరిగినది. టెక్నీషియన్స్ కి నాణ్యమైన తపరియా పనిముట్లు ఇవ్వాలని తదితర సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు టేకుమట్ల తిరుపతి,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు,తోట వెంకటస్వామి,వర్క్ షాప్ మైన్ కమిటీ సేఫ్టీ కమిటీ సభ్యులు ఎగ్గేటి రాజేశ్వరరావు, మస్కా భూమయ్య,కన్నం వేణు,కొండ్రు వెంకటేశ్, సిద్ధం శ్రీనివాస్,కన్నెబోయిన రాజయ్య,కిరణ్. బైరిపోశాలు, పొన్నం శ్రీనివాస్,కె వెంకట్రావ్, కృష్ణ,రాజేందర్,తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోదావరి హారతి



**అగ్నిధార న్యూస్ మంథని :**పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గౌతమేశ్వర స్వామి సన్నిధిలోని గోదావరి తీరాన సాయంత్రం వేళల మొదలుకొని రాత్రి వరకు గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నదీమతల్లికి మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ.... భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో నదీమ తల్లుల పూజా పద్ధతి ఒక భాగం అని భారతీయ సనాతన ధర్మంతో కూడిన వైభవోపేతమైన ధార్మిక కార్యక్రమం అని హైందవ ధర్మ పటిష్టతకు ఐక్యతకు వేద కాలం నుండి ఈ పరంపర కొనసాగుతూ వస్తుందని దురదృష్టవశాత్తు మత చాందసవాదులైన బాబర్, అక్బర్, హుమాయిన్, ఔరంగాజేబ్, తుగ్లక్ వంటి దుర్మార్గులు దేవాలయాల ధ్వంసం తో పాటు ఈ దేశ సంస్కృతిని సాంప్రదాయాలను విచ్చిన్నం చేశారని అన్నారు. తెలంగాణలో నదిహారతులను 2012 వ సంవత్సరంలో ధర్మపురి కేంద్రంగా ప్రారంభించి ప్రస్తుతం నిజామాబాద్ లోని కందకుర్తి నుంచి భద్రాచలం వరకు కార్తీక మాసంలో నది తీరాన పుణ్యస్థలాలు చారిత్రక స్థలాలలో 76 చోట్ల నది హారతుల కార్యక్రమం గోదావరి హారతి ఉత్సవ సమితి నిర్వహిస్తుందని అన్నారు. సాయి రెడ్డి స్వామి జీ మాట్లాడుతూ... కార్తీక మాసంలో దీపారాధన పరమ పవిత్ర మైనదని అందులో నదిలో దీపాలు వదలడం వలన మహిళల సౌభాగ్యం శతవసంతాలు విలసిల్లుతుందనీ, పరమ పవిత్రమైన గంగా నది తర్వాత అంతటి విశిష్టత సంతరించుకున్నది గోదావరి నది అని గత జన్మల పుణ్యఫలమే గోదావరి తీరాన నివసిస్తున్నామని పవిత్ర నదిని కలుషితం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి మాట్లాడుతూ... మంథనిగా పిలవబడుతున్న ఒకప్పటి మంత్రపురి క్షేత్రమని వేదాలు విలసిల్లిన ప్రాంతమని నది హారతుల కార్యక్రమం 13 సంవత్సరాలుగా గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ముందుగా నది పూజ లో భాగంగా గోదావరి అమ్మవారికి చీర సారె గాజులు పసుపు కుంకుమ కొత్త శ్రీనివాస్ గుప్త దంపతులు సమర్పించారు. అవధానుల శ్రీకాంత్ శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య గోదావరి నది మతల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, ఏక హారతి, ధూప హారతి ఇవ్వడం జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు గర్రెపల్లి వెంకన్న ఉత్సవ సమితి సభ్యులు మేడగోని రాజమౌళి గౌడ్ ఆకుల సాగర్ ,రామడుగు మారుతి ,బోగోజుశ్రీనివాస్, బోయిని నారాయణ సబ్బని సంతోష్ , వేముల లక్ష్మి, రేపాల ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు

# వేతనాల చెల్లింపులో అన్యాయం




## కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

## ఏఐటియుసి నాయకులు.

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** సింగరేణి లో సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న సెమీస్కిల్డ్ కార్మికుల కు అన్ స్కిల్డ్, హైస్కిల్డ్ లో పని చేస్తున్న వారికి సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించడం అన్యాయమని, వివిధ ట్రేడ్ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లింపులో న్యాయం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగ్గ వేతనాలు యాజమాన్యం చెల్లించడం లేదని, దీని పై ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.


సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పేర్మినెంట్ కార్మికుల లాగానే పని చేస్తున్నారని కాని వారికి ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని గత పది సంవత్సరాల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ సింగరేణిలో ఉన్న టిజిబికేఎస్ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని పేర్కొన్నారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు యాజమాన్యం తక్కువ పేమెంట్ చేయడం వల్ల వారు ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ట్రేడ్స్ మెన్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సెమీ స్కిల్డ్, హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాల్సి ఉండగా అన్ స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ పది వేలు చెల్లించాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని, కాని యాజమాన్యం ఐదు వేల రూపాయలు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని, కాంట్రాక్టు కార్మికుల కు లాభాల్లో వాటా బోనస్ ఇప్పించడం ఏఐటియుసి ఘనత వారు పేర్కొన్నారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యలను ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ ఏరియా అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఏ గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు సంకె అశోక్, వెంకటరెడ్డి, బిట్టి వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్ మరియు సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు బి రాజయ్య, పోషం, హరికృష్ణ, రామాంజన్, సతీష్, శంకర్ వీరాచారి, మధు, రవీందర్, రమేష్ అజయ్ తో పాటు దాదాపు 100 మంది సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ..




**అగ్నిధార న్యూస్, భీమారం మండలం, నవంబర్ 19:**జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నెగూడెం 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రం ఆవరణలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సి జి ఆర్ ఎఫ్ II మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ II చైర్పర్సన్ ఎరుకల నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు, గృహ విద్యుత్ వినియోగదారులు ఏ సమస్య ఉన్నా విద్యుత్ అధికారులను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని, రైతులకు గృహ వినియోగదారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ మెంబర్ టెక్నికల్ సలంద్ర రామకృష్ణ, సి జి ఆర్ ఎఫ్%××% మెంబెర్ ఫైనాన్స్ లకావత్ కిషన్ , జగిత్యాల ఎస్ ఈ సాలియా నాయక్,జగిత్యాల ఎఫ్ ఏ ఓ తిరుపతయ్య, మెట్టుపల్లి డి ఈ ఈ గంగారం, కోరుట్ల రూరల్ ఏ డి ఈ రఘుపతి , అశోక్, అర్జున్, భూమేశ్వర్, దివాకర్ ఇంజనీర్స్ ,విద్యుత్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నిక



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా** :సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర ప్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డి కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర ప్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నరు

## కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి వెల్లడి..




**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమైన రహదారులలో వీధి లైట్లు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యాన్ని వీధిలైట్లు కావాలని కోరగా మంగళవారం ఉదయం ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సీజీఎం ఉదయ్ రాజ్ హన్స, హెచ్ఆర్ అధికారి ఉదయ్ గార్లు దాదాపుగా 11 లక్షల 55 వేల విలువగల 340 వీధిలైట్లను (90వాట్స్) స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం దందాలకు దోపిడీలకు అరాచకాలకు మాత్రమే పని చేస్తూ పరిపాలన చేయడం వల్ల విజ్ఞులైన రామగుండం ప్రజలు వారిని చిత్తుచిత్తుగా ఓడించడమే కాక,దాదాపుగా గత 30 సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన శక్తి మేర ప్రజా అవసరాలను తీరుస్తూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కేవలం రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమని నమ్మి భారీ మెజారిటీతో గెలిపించడం జరిగింది.. గెలిచిన నాటినుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన కొనసాగిస్తూ ప్రజా అవసరాలకై పాటుపడుతూ,ఇక్కడి స్థానిక పరిశ్రమల డిఎంఎఫ్టి సిఎస్ఆర్ తదితర నిధులను వారి బాధ్యతగా నియోజకవర్గానికి అందించాలని, అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పదేపదే వారికి సూచించగా గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యం దాదాపుగా 5 లక్షల విలువచేసే వీధిలైట్లను అందించడంతోపాటు నేడు దాదాపుగా 11 లక్షల 55వేల రూపాయల విలువగల 340 వీధిలైట్లను అందించి ఈ ప్రాంత అభివృద్ధికి వారు సహకరిస్తున్న తీరుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, గడిచిన 10 ఏళ్లలో రామగుండం అభివృద్ధికై ఇక్కడి పరిశ్రమల సహకారం, భాగస్వామ్యం తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్ నాయకులు నేడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పై,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పలుచన చేయడానికి కొన్ని తప్పుడు అనాలోచిత, అజ్ఞానపు, అనవసరపు మాటలు మాట్లాడుతున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టేనని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసి జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరిస్తారని, ఇకనైనా వారు పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించడంతోపాటు, ఎన్టిపిసి ఏ టైప్ గేట్ నుండి గౌతమ్ నగర్ సెంటర్ వరకు వీధిలైట్లు లేక ఎంతోమంది ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు కూడా అనేకం, అలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేలా గౌరవ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యంతో చర్చించి, ఆ పనులు త్వరగా జరిగేలా ఆదేశాలు ఇవ్వగా, పనులు ప్రారంభమై పిల్లర్ల వరకు పూర్తి అయ్యాయని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు జరిగి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరుగుతుందని, అభివృద్ధిపై తప్పుడు విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఒకసారి అక్కడికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని వారికి సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు మహిళా విభాగం నాయకురాలు మరియు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు మున్సిపల్ అధికారులు ఉన్నారు..

# స్వాతంత్రం పట్ల కోరికను రగిలించిన మాతృమూర్తి

## నమ్మకమైన దేశభక్తురాలు మన ఝాన్సీ

## గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**భారత దేశం బ్రిటిష్ పాలనలో స్వాతంత్రం పొందాలన్న కోరికను రగిలించిన, మొట్టమొదటిమాతృమూర్తి అని, నమ్మకమైన దేశభక్తురాలని ఝాన్సీ లక్ష్మీబాయి పుట్టినరోజు సందర్భంగా వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి మంగళవారం అగ్నిధార న్యూస్ తో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తిని,స్త్రీలకు వ్యక్తిత్వం ఉందని నిరూపించిన మొదటి మహిళగా, సమర్థురాలైన పాలకురాలు శత్రువుల పాలిట కాళికాగా స్వాతంత్రం పట్ల కోరికనురగిలించిన గొప్ప దేశమాత అని ఈ నవంబర్ 19 ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన సందర్భంగా ప్రతి ఒక్క మహిళ ఆమెను స్మరించు ్రంచుకుని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు, మరియు స్త్రీనిమనిషిగా గుర్తించిన రోజుల్లో స్త్రీలకి శక్తిసామర్థ్యాలు ఉంటాయని వారికి వ్యక్తిత్వాలు ఉంటాయని ఆమె నిరూపించింది అని,రాణి ఝాన్సీలక్ష్మీబాయి 1857లో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమైనప్పుడు నమ్మకమైన దేశభక్తురాలు మరియు ముఖ్యమైన స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆమె బలం ఆమె ధైర్యం మరియు క్రూరమైన బ్రిటిష్ సామ్రాజ్యానికి లొంగిపోవడానికి మరియు నమస్కరించడానికి నిరాకరించింది.

ఆమె బ్రిటీష్ వారితో పోరాడి 29 సంవత్సరాల వయస్సులో యుద్ధంలో మరణించింది,మలిదశ ఉద్యమానికి బీజాలు నాటారని, ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతీయ మహిళలు స్వశక్తిగా వ్యక్తిగత స్వేచ్ఛను పొందవచ్చని ఆయన అన్నారు.

# గోదావరిఖని బస్ డిపో ముందు సి.ఐ.టి.యూ. ధర్నా




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం రోజు సిఐటియూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సు డిపోల ముందు ధర్నాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది.అందులో భాగంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ డిపో ముందు ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఐక్యతను దెబ్బతీయడానికి ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించడం జరిగిందనీ అన్నారు. దీన్ని అలుసుగా తీసుకొని కార్మికుల ప్రశ్నించకుండా ఉండడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ నిర్ణయం అయితే చేసిందో ఆ అవకాశాన్నిఉపయోగించుకొని డిపో మేనేజర్ దగ్గర నుంచి పై అధికారుల వరకు కార్మికులపై పనిగంటలు, పని వేళలు,పనిభారాలు మోపుతున్నారనీ అన్నారు.

వారంలో ఆరురోజులపాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేయిస్తున్నారనీ అన్నారు. ఆఫ్ లు క్యాన్సల్ చేసి డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. మహిళలకు కూడా మినహాయింపు లేకుండా అర్ధరాత్రి వరకు డ్యూటీలుచేయిస్తున్నారన్నారు. నెలకు నాలుగు డబల్ డ్యూటీ చేయాలని, ఒకవేళ చేయకపోతే సెలవులు ఇవ్వమని చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారు. అంతేకాకుండా పర్మినెంట్ డ్యూటీ చార్టుల్లో మార్పులు చేస్తామని తీవ్రమైన బెదిరింపులు చేస్తున్నారనీ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ఒక్కరోజైనా సరే సెలవు దొరకడం కార్మికులకు కష్టంగా మారిందన్నారు.ఇలాంటి వేధింపులు డిపో మేనేజర్, పై అధికారులు ఆపాలని సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందనీ అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని హామీ ఇవ్వడం జరిగిందనీ కానీ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదన్నారు. అంతేకాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలో కొత్తవారిని నియమించాలని ఆర్టీసీని ఆదేశించడం జరిగింది. అంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఆర్టీసీలో కార్మిక సంఘాలను పునరుద్ధరణ చేయాలనే ఆలోచన లేనట్లు ఉందని అన్నారు.కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకోవడం పాలకుల భిక్ష కాదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అని ఇది పాలకులు గుర్తించాలని అన్నారు. ఆర్టీసీ కార్మికుల గొంతు నొక్కడం సరైనది కాదని, ఆర్టీసీ కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా కార్మిక వర్గం, ప్రజలు అండగా నిలవాల్సి ఉందని అన్నారు. అదేవిధంగా అదేవిధంగా ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.దీంతో పాటు ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరించాలని, కార్మికులపై వేధింపులు ఆపాలని అన్నారు.ప్రజల అవసరాలకు సరిపోయే విధంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు సామాజిక ట్రస్టులకు కార్మిక సంఘాల భాగస్వామ్యంతో బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంను డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంను హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు నేర్వట్ల నరసయ్య, నాయకులు, కార్యకర్తలు టి.నరహరి రావు, రంగయ్య, శివకుమార్, గణేష్, బాలకృష్ణ, శ్రీనివాస్, తిరుపతి, సంపత్, దీప, మహేశ్వరి, అంజలి, శంకరమ్మ, నరసమ్మ, మంజుల, రమ, వాసవి, రజియా సుల్తానా, వరలక్ష్మి,సుగుణమ్మ, జమున తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలు ఆపాలి

## హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు, టి ఎస్ యు ఎస్ ,ఏ ఐ ఎఫ్ టి యు డిమాండ్.



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.ఈ యొక్క సమావేశంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామరగట్టయ్య ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాములు మాట్లాడుతూ... గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట రోడ్ల వెడల్పు కార్యక్రమానికి పూనుకున్న సింగరేణి యాజమాన్యం.ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా క్వాటర్లను తొలగించడం సరియైనటువంటిది కాదన్నారు. కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి కార్మికుల అభిప్రాయం మేరకు వారికి సంతృప్తికరంగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు.కార్మిక సంఘాలు కార్మికులకు అండగా నిలబడాలని సింగరేణి యజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం పునర్ ఆలోచించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు జక్కుల నారాయణ, ఈ నరేష్, ఆంజనేయులు, కృష్ణ ప్రసాద్, రత్నకుమార్, కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధి వినాయక ఆలయంలో ఘనంగా సంకట హర చతుర్థి



**అగ్ని ధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలోని న్యాలకల్ మండలం లోని రెజింతల్ గ్రామ శివారు లో వెలసిన శ్రీ సిద్ది వినాయక దేవస్థానం లో కార్తీక మాసం సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం రాత్రి వరకు భారీగా భక్తులు తెలంగాణ రాష్ట్రం తో పాటు,కర్ణాటక ,మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు,సంకట హర చతుర్థి ,శివుడికి ప్రీతివంతం అయిన సోమవారం కార్తీక మాసం కావడం తో భారీగా భక్తులు తరలి వచ్చి సిద్ధి వినాయక దర్శనం చేసుకున్నారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తుల సహకారంతో ప్రసాద వితరణ తో పాటు అన్నదాన కార్యక్రమం ను ఏర్పాటు చేశారు,, ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు తరలి వచ్చారు.

# ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ లో పాల్గొన్న వికాస్ యాదవ్



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** దేశ రాజధాని ఢిల్లీ వేదిక గా ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ – ఐ టి యు సి ( Asia - Pacific ) నిర్వహిస్తున్న . ఇండియన్ నేషనల్ యూత్ వర్క్ షాప్ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి ఐ ఎన్ టి యు సి , హెచ్ఎంఎస్ , ఏస్ ఈడబ్ల్యూ ఏ , సి ఎఫ్ టి యు ఐ నుండి యువ ప్రతినిధులు హాజరుకాగా తెలంగాణ రాష్ట్రం నుండి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ హాజరై తెలంగాణ పరిస్తుల పై మాట్లాడారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో ట్రేడ్ యూనియన్ మూమెంట్ లో యువత పోచించాల్సిన పాత్ర వంటి అనేక అంశాలను చర్చించారు . ఈ సందర్భంగా తనకు ఈ అవకాశాన్ని కల్పించి యువత కి మంచి మంచి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న, జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి , ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి ఆర్డి చంద్ర శేఖర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 21 నుంచి జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు అన్ని రకాల పాఠశాలకు నవంబర్ 21 22 23 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ ను వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ స్కూల్ నందు నిర్వహిస్తున్నాం అని మంగళవారం ఒక ప్రకటనలో వనపర్తి జిల్లా విద్యాధికారి గోవిందరాజులు తెలిపారు.దీనికి సంబంధించి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాలలో గైడ్ టీచర్ ను, విద్యార్థులను సిద్ధం చేయాలని, మరిన్ని వివరాలను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో కానీ, డి.ఎస్.ఓ ద్వారా గాని పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు

# యాదవ అహిర్ జవాన్లకు ఘనంగా నివాళులు



## అ.భా.యాదవ మహాసభ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్

**అగ్నిదారన్యూస్ జగిత్యాల జిల్లా/ గోదావరిఖని** భారతదేశ ప్రజలు 1962 నవంబర్ 18న దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటున్న వేల చైనీయులు మన దేశంలోకి చొరబడడానికి చేసిన పన్నాగాలను తమ ప్రాణాలను అర్పించి తిప్పి కొట్టిన 114 మంది యాదవ అహీర్ జవాన్లను స్మరించుకుంటూ రేజంగ్లా డేను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ యాదవ్ అమరవీర జవాన్లకు అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు, ఈ సందర్భంగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ దేశ యుద్ధ ఇతిహాసాలలో ప్రముఖంగా ఉండదగ్గ రేజంగ్లా యుద్ధం గురించి చరిత్రలో ఒక్క మాట కూడా లేకపోవడం బాధాకరమన్నారు సుమారు 16 వేల అడుగుల ఎత్తులో 25 డిగ్రీల శీతల ఉష్ణోగ్రతలో చాతుల్ అనే ప్రాంతంలో సుమారు 5 వేల మంది చైనా సైనికులు దేశంలోకి చొరబడడానికి ప్రయత్నించగా వారిని నిలువరించేందుకు మన దేశంలో సరైన ఆయుధ సంపత్తి లేకున్నా ప్రతి సైనికుడు 100 మంది చైనీయుల సైన్యాన్ని మట్టుబెట్టాలన్న దృఢ సంకల్పంతో లాస్ట్ మ్యాన్ లాస్ట్ బుల్లెట్ అనే నినాదంతో పోరాడారని చెప్పారు, చివరికి తమ వద్ద ఉన్న ఆయుధ తూటాలు అయిపోయిన వెనుకంజ వేయకుండా ఎదురెళ్లి పిడుగులు, ముష్టి ఘాతాలతో చైనీలను నిలువరించి మన దేశ సరిహద్దులను దేశ ప్రజలను కాపాడిన 114 మంది యాదవ అమర జవాన్ల చరిత్ర ఇప్పటివరకు చాలామందికి తెలియకపోవడం, ఏ పాఠ్య పుస్తకంలోనూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. దేశాన్ని కాపాడిన యాదవ జవాన్లకు ఒక పరం వీర్ చక్ర, ఒక మహా వీర్ చక్ర, 6 వీర్ చక్ర, 8 సేన పథకాలను అప్పటి ప్రభుత్వం అందజేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రేజంగ్లా యుద్ధాన్ని గుర్తించి అహిర్ జవాన్ల స్మృతి యార్థం ఒక మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా తరఫున కేంద్రాన్ని డిమాండ్ చేశారు. భావి భారత పౌరులకు, సైనికులకు దేశం పట్ల ప్రేమ, భక్తి, ఉత్తేజాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అహిర్ రెజిమెంట్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారత సైన్యం నవంబర్ 18న ప్రపంచ దేశాలకు తెలిసేలా భారత సార్వభౌమత్వాన్ని తెలిపేలా రేజంగ్లా డే ను ఘనంగా జరుపుకొని దేశ ప్రజలకు భారత యుద్ధ ఇతిహాసాలను తెలుసుకొని దేశభక్తి పెంపొందించుకునేలా ఏర్పాటు చేయాల్సిందిగా రెబ్బటి రాజశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రెబ్బటి పెద్ద రాజేందర్ యాదవ్, పంతంగి వెంకటేష్ యాదవ్, ముక్కెర గోపాల్ యాదవ్, రెబ్బటి అనోక్ యాదవ్, రమేష్ యాదవ్, రవి యాదవ్, ఆదిత్య యాదవ్, దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధిలైట్లను అందజేసిన ఆర్ ఎఫ్ సి ఎల్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమైన రహదారులలో వీధి లైట్లు సరిగా లేక ప్రమాదాలుజరుగుతున్నాయని ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యాన్ని వీధిలైట్లు కావాలని కోరగా ఉదయం ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సీజీఎం ఉదయ్ రాజ్ హన్స, హెచ్ఆర్ అధికారి ఉదయ్ గార్లు దాదాపుగా 11 లక్షల 55 వేల విలువగల 340 వీధిలైట్లను (90వాట్స్) స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ...గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పక్కనపెట్టి కేవలం దందాలకు దోపిడీలకు అరాచకాలకు మాత్రమే పని చేస్తూ పరిపాలన చేయడం వల్ల విజ్ఞులైన రామగుండం ప్రజలు వారిని చిత్తుచిత్తుగా ఓడించడమే కాక,

దాదాపుగా గత 30 సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన శక్తి మేర ప్రజా అవసరాలను తీరుస్తూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కేవలం రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమని నమ్మి భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని.గెలిచిననాటినుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన కొనసాగిస్తూ ప్రజా అవసరాలకై పాటుపడుతూ,ఇక్కడి స్థానిక పరిశ్రమల డిఎంఎఫ్టి సిఎస్ఆర్ తదితర నిధులను వారి బాధ్యతగా నియోజకవర్గానికి అందించాలని, అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పదేపదే వారికి సూచించగా గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యం దాదాపుగా 5 లక్షల విలువచేసే వీధిలైట్లను అందించడంతోపాటు దాదాపుగా 11 లక్షల 55వేల రూపాయల విలువగల 340 వీధిలైట్లను అందించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తున్న తీరుకు కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, ల గడిచిన 10 ఏళ్లలో రామగుండం అభివృద్ధికై ఇక్కడి పరిశ్రమల సహకారం, భాగస్వామ్యంతీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్ నాయకులు నేడు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పై,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పలుచన చేయడానికి కొన్ని తప్పుడు అనాలోచిత, అజ్ఞానపు, అనవసరపు మాటలు మాట్లాడుతున్న తీరును ప్రజలందరూగమనిస్తున్నారని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్ము వేసినట్లేనని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీస్తారని జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరిస్తారని, ఇకనైనా వారు పద్ధతిని మార్చుకోవాలని హెచ్చరించడంతోపాటు, ఎన్టిపిసి ఏ టైప్ గేట్ నుండి గౌతమ్ నగర్ సెంటర్ వరకు వీధిలైట్లు లేక ఎంతోమంది ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు కూడా అనేకం, అలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేలా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యంతో చర్చించి, ఆ పనులు త్వరగా జరిగేలా ఆదేశాలు ఇవ్వగా, పనులు ప్రారంభమై పిల్లర్ల వరకు పూర్తి అయ్యాయని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు జరిగి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరుగుతుందని, అభివృద్ధిపై తప్పుడు విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఒకసారి అక్కడికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు మహిళా విభాగం నాయకురాలు మరియు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు మున్సిపల్ అధికారులు ఉన్నారు..



# లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుబడిన ఎమ్మార్వో, ఆర్ఐ అధికారులు

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** అంతర్గం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు మంగళవారం ఏసీబీ తనిఖీలో పట్టుబడ్డారు. అయితే 12 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన అంతర్గాం మండలం ఎమ్మార్వో ఉయ్యాల రమేష్, ఆర్ ఐ శ్రీధర్. సీజ్ అయిన ఇసుక ట్రాక్టర్ ను రిలీజ్ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన అధికారులు. ఇదివరకే రిలీజ్ కోసం ఫైన్ పైసలు కట్టినప్పటికీ ఎమ్మార్వో ఆర్ ఐ లు కలిసి బాధితుని వద్ద డబ్బులు డిమాండ్ చేశారని డబ్బులు ఇస్తేనే ట్రాక్టర్ రిలీజ్ చేస్తామని బెదిరింపుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు అయితే ఈ మేరకు ఏసీబీ అధికారులను సంప్రదించగా వారు మంగళవారం సడన్ ఎంట్రీ ఇవ్వడంతో అధికారులు కంగు తిన్నారు. ఈ దాడిలో ఒక అధికారి దొరకగా మరొక అధికారి పరారీలో ఉన్నారని విశ్వసనీయమైన సమాచారం. ఎమ్మార్వో కార్యాలయంలో విచారణ చేస్తున్న ఏసీబీ డీఎస్పీ వి వి రమణమూర్తి. దీనిపై విచారణ జరిపి తదుపరి చర్య తీసుకుంటామని ఏసిబి అధికారం తెలిపారు.

# మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు ఎక్స్గ్రేషియా చెక్ అందజేత



**అగ్నిదారన్యూస్ (రామగుండం కమిషనరేట్ గోదావరిఖని):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. లక్ష్మి నారాయణ హెచ్ సీ 1583 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శంకరమ్మ కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను ఈ రోజు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, సూపరిండెంట్ సంధ్య, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరమ్ పాల్గొన్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరానికి ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంత ప్రజల కోసం తేది 19 నుండి 27 వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయన తెలిపారు. మొదటిరోజు ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతున్నఉచిత కంటి శిబిరంలో సాయంత్రానికి 430 మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 220మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని అన్నారు. 26 మంది పేషంట్లు మొదటి రోజు కంటి శుక్లాల సర్జరీకి సెలెక్ట్ కావడం జరిగిందని తెలియజేశారు. ఇంకా ఎనిమిది రోజుల పాటు కొనసాగే ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో

శంకర నేత్రాలయ వైద్యులుబైరం రాజు, ప్రశాంత్, బాను, మహేష్, వెంకటేష్ లతో పాటుఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీ రాములు, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లయ్య, మల్లేష్ నాయక్, రమేష్ గౌడ్, కొండల్, రమేష్ నాయక్, కొండల్ రెడ్డి, రఘు, యాదయ్య, శేఖర్, శ్రీపతి, రవి, అభినవ్ రెడ్డి, శ్రీను, మహేష్, కళ్యాణ్, భాస్కర్, కృష్ణ యాదవ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేతకీ ఆలయ పాలక మండలి నోటిఫికేషన్ విడుదల



ఆలయ ఈవో శశిధర్

**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి)** జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలోని జరా సంగం మండల కేంద్రంలో కొలువైన సంగారెడ్డి జిల్లా లోనే అతిపెద్ద శైవ క్షేత్రం గా విరాజిల్లుతున్న కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం నకు పాలక మండలి లేక అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి అని భక్తులు ఇబ్బందులకు గురి అయ్యేవారు. దీంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర దేవాదాయ ధర్మ శాఖ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయనికి పాలక మండలి నోటిఫికేషన్ ను విడుదల చేసింది, అని దేవాలయ ఇవో శశిధర్ పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్ విడుదల అయిన 20 రోజుల లోపు ధర్మ కర్తల మండలి కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు, ఈ దరఖాస్తు కోసం దేవాదాయ ధర్మ ధాయ చట్టం 30/ 1987,సవరించిన చట్టం 33/ 2007 రూల్ (బి)సబ్ రూల్ (1) సెక్షన్ (15) ఉప సెక్షన్( 2 ) లోబడి ధర్మ కర్తల మండలి నియమించబడుతుంది,అని పేర్కొన్నారు, కాబట్టి ఆసక్తి గల వారు నిర్ణీత సమయంలో దేవాదాయ ధర్మ దయ శాఖ కార్యాలయం హైదారాబాద్,లో గాని లేదా జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి కార్యాలయం లో గానీ దరఖాస్తు చేసుకోవాలని ఆలయ ఈవో శశిధర్ తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 3,10,22 వ వార్డులల్లో మంగళవారం రోజున ( టి యు ఎఫ్ ఐ డి సి ) నిధులతో 1 కోటి 32 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా పలు వార్డుల నాయకులు,మహిళలు, ప్రజలు ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

సి.సి రోడ్లు, డ్రైనేజీలు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. వచ్చే వేసవి నాటికి మంచినీటి కొరత కూడా లేకుండా అధికారులను అప్రమత్తం చేసినట్టు చెప్పారు. పట్టణ శివారు ప్రాంతాలకు కూడా నీరు అందే విధంగా చూస్తామని అన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే గుర్తు చేశారు.సన్న వడ్లకు క్వింటాలుకు బోనస్ రూ.500 వందల చొప్పున గత నాలుగైదు రోజులుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతోందని వివరించారు. ఈ నెలలోగా పట్టణంలో చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలు పూర్తి చేసుకొని త్వరతగతిన పనులు పూర్తయ్యేట్టు చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు కౌన్సిలర్లు తన దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పలు వార్డుల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే విజయరమణ రావుకి తెలుపగా సానుకూలంగా స్పందించి అతి త్వరలో వారి సమస్యలను అన్ని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, సందవేణి రాజేందర్, సయ్యద్ మస్రత్,పట్టణ కౌన్సిలర్లు ఉప్పు రాజు, గాదె మాధవి, భిక్షపతి, నూగిళ్ళ మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్, అమ్మర్శెటీ సతీష్, కొమ్ము సుధాకర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పుదారి మహేందర్,బొద్దుపల్లి తిరుపతి, ఏడల్లి శంకర్, కటికనపెల్లి రవి,వేముల రాజు, గడ్డం సాయి, వెర్షం, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజ నిర్మాతలు



రాయికొడ్ ఎంఈఓ అంజయ్య.

**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ అంతర్జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా రాయికొడ్ మండల పాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు రాయికొడ్ మండల యం.ఈ.ఓ అంజయ్య సన్మానించారు. అనంతరం రాయికొడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు సమాజ నిర్మాతలని చేసిన పనులు, సేవలు మరువలేనివని కొనియాడారు. సమాజములో ఎలాంటి అన్యాయాలు ,అక్రమాలు జరిగిన ప్రజల దృష్టికి తీసుకెళ్లేది ఒక్క పత్రిక విలేకర్లు మాత్రమే అని ఆయన అన్నారు. అంతే కాకుండా పెన్ను,గన్నులంటిది అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించడములో పత్రిక విలేకర్లు, ఎలాక్ట్రానికి మీడియా రిపోటర్లు ముందంజలో ఉండి అన్యాయాన్ని ఎదిరిస్తూ ఉంటారని అన్నారు. అదే విధంగా ప్రపంచములో నిజాన్ని నిర్భయంగా తమ కలముతో సమాజాన్ని చైతన్యం పరుస్తున్న పాత్రికేయులకు అంతర్జాతీయ పాత్రికేయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సునంద, ఖైరతలి,ప్రతిభ, శివలక్ష్మి, వెనుబాబు, శోభ రాణి, అనంతరావు, సునీత, సంగీత, వినోద, నాగరాణి, జ్యోతి, అపర్ణ, నటరాజ్, శ్రవణ్ కుమార్, కోటేశ్వర్ . తదితరులు ఉన్నారు.

## ఆడ తోడు కోసం... వందల కిలోమీటర్ల నడక

అదిలాబాద్: మనుషులకే కాదు జంతువులకు కూడా ఇష్టాలుంటాయి, ప్రేమలుంటాయి, కోరికలూ ఉంటాయి. అదేదో సినిమాలో సుకుమార్ చెప్పినట్టు.. నిద్ర, ఆకలి, శృంగారం అనేవి మనుషులతో పాటు జంతువులకూ ఉంటాయి. అసలే అతి పెద్ద పులి. పైగా వయసు మీద ఉంది. హార్మోన్లు యుద్ధం చేస్తుంటే కోరికలతో రగిలిపోయింది. ఆడ తోడు కోసం వెతికింది. ఎక్కడ కూడా అడగాలి కనిపించలేదు. తన ఉన్న అడవిలో 1:3 అన్నట్టుగా ఒక్కో ఆడ పులికి మూడు మగ పులుల కాంపిటీషన్ ఉంది. వాటి బలం ముందు ఇది పెద్దగా ఆనదు. దీంతో కాళ్లకు పని చెప్పింది. తాను ఇన్నాళ్లుగా ఉన్న మహారాష్ట్ర అడవిని దాటింది. ఎదురొచ్చిన వాగులను దాటింది. అడ్డంగా ఉన్న బొగ్గు గనులను దాటింది తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చింది.. ఆదిలాబాద్ జిల్లాలోని మహబూబ్ ఘాట్ నుంచి నిర్మల్ జిల్లా పరిధిలోని అడవుల్లోకి వెళ్ళింది. అక్కడ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో ఆ పులి కదలికలు కనిపించాయి. అయితే ఆ పులి పేరు జానీ అని..కొంత కాలంగా అది ఆడ తోడు కోసం తిరుగుతోందని అటవీ శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. జానీ మాత్రమే కాకుండా ఎస్ 12 అనే పేరు గల పులి కూడా ఇలానే తిరుగుతోందని అటవీశాఖ అధికారులు వివరించారు. ముఖ్యంగా జానీ కొంతకాలంగా ఆదిలాబాద్ అడవుల్లోకి రావడం మహారాష్ట్ర వెళ్ళిపోవడం.. మళ్లీ అక్కడి నుంచి ఆదిలాబాద్ అడవుల్లోకి ఎంట్రీ ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇలా ఏకంగా 500 కిలోమీటర్లు ఆ పులి నడిచింది. జానీకి ఆడ తోడు దొరకకపోవడంతో ఎట్టకేలకు అది మహారాష్ట్ర సరిహద్దుకు వంద మీటర్ల దూరంలో ఉన్నఅప్పారావుపేట బీట్ పరిధిలోని కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోకి వచ్చే పెంబి అడవుల్లోకి వెళ్లిపోయింది. స్థానికంగా ఉన్న రైతులు జానీ పాదముద్రలు చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పెంబి తండ భీమన్న చెరువు ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు గుర్తించిన అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు.. జానీ పాదముద్రలు నిర్మల్ జిల్లా కుంటాలమండలం లోని అటవీ ప్రాంతంలో.. మహారాష్ట్రకు సరిహద్దున 100 మీటర్ల దూరంలో అప్పారావుపేట బీట్ పరిధిలో జానీ ఆనవాళ్లు కనిపించాయి. అయితే ఈ సమాచారాన్ని తెలంగాణ అటవీశాఖ అధికారులు మహారాష్ట్ర అటవీశాఖ అధికారులకు అందించారు.. అయితే సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్ వద్ద పెద్దపులి కనిపించింది.. అదే మార్గంలో కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోకి వెళ్లిపోయిందని అధికారులు ప్రకటించారు. అయితే కవ్వాల్ ప్రాంతంలో ఆడపులులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇక్కడ ఉన్న మగ పులులు జానీకి అంత అవకాశం ఇస్తాయా? అనేది అనుమానమేనని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఒకవేళ అదే జరిగితే జానీ మళ్లీ మహారాష్ట్ర అడవిలోకి వెళ్లక తప్పదని వారు వివరిస్తున్నారు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com